Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్



విలేఖర్లు కావలెను



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో జిల్లాలు,నియోజకవర్గాలు మండలాల వారీగా " సత్యమేవ జయతే " తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను

ఆసక్తి ఉన్నవారు ఈ నెంబర్ కి సంప్రదించగలరు

J.BHASKER Managing Director PH ; 9398191920

P.AARYA NAYAK Joint MBNR District Bureau PH ; 9281116767

SHADNAGAR



సంపుటి : 01 సంచిక : 155 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం 29-06-2025 పేజీలు :12 వెల :2/-


# గ్లోబల్ సిటీగా హైదరాబాద్..
# శరవేగంగా అభివృద్ధి !



హైదరాబాద్ : తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేగంగా ముందుకు వెళ్తోంది. శనివారం శేరిలింగంపల్లిలో శిల్పా లేఅవుట్ ఫేజ్-2 వద్ద నిర్మించిన కొత్త ఫ్లైఓవర్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన నగర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రకటనలు చేశారు. ఈరోజు (జూన్ 28న) ప్రారంభించిన ఈ ఫ్లైఓవర్ నగర ట్రాఫిక్ సమస్యల తగ్గింపులో భాగంగా కీలక పాత్ర పోషిస్తుందని సీఎం పేర్కొన్నారు. శేరిలింగంపల్లితో పాటు మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల ట్రాఫిక్‌ను సమర్థవంతంగా మేనేజ్ చేయడంలో ఇది ఉపయోగపడనుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పీజేఆర్ సేవలను గుర్తు చేస్తూ ఆయన ప్రజల పక్షాన పోరాడిన నేతగా గుర్తింపు పొందారని సీఎం అన్నారు.

- ఎన్ కన్వెన్షన్' తొలగించాక నాగార్జున ప్రభుత్వానికి 2 ఎకరాలు అప్పగించారు ! : రేవంత్ రెడ్డికితాబు
- హైదరాబాద్ అభివృద్ధి ఆగదన్న రేవంత్ రెడ్డి
- కంచ గచ్చిబౌలి అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత
- కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని హామీ
- ఎంతమంది రాక్షసులు అడ్డుపడినా అభివృద్ధి యజ్ఞం ఆగదన్న ముఖ్యమంత్రి
- కాలుష్య నియంత్రణకు 3 వేల ఎలక్ట్రిక్ బస్సుల ఏర్పాటుకు నిర్ణయం

హైదరాబాద్‌లో తాగునీటి సమస్యలు తొలగించడంలో పీజేఆర్ పోరాటం కీలకమని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తూ తన పాలనను ప్రజల కోసం అంకితమిస్తూ ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం చేసిన ఒక ఆసక్తికర వ్యాఖ్య ప్రత్యేకంగా నిలిచింది. గతంలో ఎన్ కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి అనుమతులు లేకపోవడంతో హైడ్రా అధికారులు ఆ కట్టడాన్ని కూల్చివేశారు. దాదాపు 3.3 ఎకరాల చెరువు భూమిని ఆక్రమించారన్న ఆరోపణల నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. నటుడు అక్కినేని నాగార్జున స్వయంగా ముఖ్యమంత్రి వద్దకు వచ్చి, చెరువు అభివృద్ధికి 2 ఎకరాల భూమిని ప్రభుత్వానికి అప్పగించారని సీఎం వెల్లడించారు. "నగర అభివృద్ధిలో నేనూ ఒక హీరోలా ఉండాలనుకుంటున్నాను" అంటూ నాగార్జున చెప్పిన మాటలను సీఎం ప్రస్తావిస్తూ ప్రశంసలు కురిపించారు. గచ్చిబౌలి, హైటెక్ సిటీ వంటి ప్రాంతాలు ఇప్పుడు 24/7 జీవించే నగరాలుగా మారిపోయాయని సీఎం పేర్కొన్నారు. ఈ ప్రాంతాల నుంచే రాష్ట్రానికి అత్యధిక పన్నులు వసూలవుతున్నాయని తెలిపారు.

హైదరాబాద్ అభివృద్ధికి దశల వారీగా కృషి చేసిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డిల పాత్రను సీఎం రేవంత్ గుర్తు చేశారు. "ఒకప్పుడు హైటెక్ సిటీ, సైబరాబాద్ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామంటే ఎవ్వరూ నమ్మలేదు. కానీ వారు వేసిన పునాదులపైనే ఈరోజు నగర అభివృద్ధి నిలబడి ఉంది" అని అన్నారు. హైదరాబాద్‌లో ఢిల్లీ, ముంబై, చెన్నై లాంటి మెట్రో నగరాల్లో ఎదురయ్యే సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. హైడ్రా ప్రాజెక్టు ద్వారా నాలాలు, చెరువుల పరిరక్షణ జరుగుతోందన్నారు. నగ ఆటోలు ప్రవేశపెట్టే పనిలో ఉన్నామని పేర్కొన్నారు. ఈ వాహనాలపై పన్ను మినహాయింపు ఇస్తున్నామని గుర్తు చేశారు. 2029 నాటికి శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా విస్తరించే అవకాశం ఉందని సీఎం ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యేలు అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తే, ప్రభుత్వం పూర్తి మద్దతుతో

మిగతా 2లో



# పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి...
# 16 మంది సైనికుల మృతి

- ఉత్తర వజీరిస్థాన్‌లో సైనిక కాన్వాయ్‌పై ఆత్మాహుతి దాడి
- ఘటనలో 16 మంది పాక్ సైనికులు దుర్మరణం
- 24 మందికి పైగా గాయాలు, వారిలో పౌరులు కూడా ఎలుడు ధాటికి రెండు ఇళ్ల పైకప్పులు కూలి ఆరుగురు చిన్నారులకు గాయాలు
- తామే దాడికి పాల్పడినట్టు ప్రకటించిన పాకిస్థానీ తాలిబన్లు ఆఫ్ఘన్‌లో తాలిబన్ల పాలన తర్వాత పాక్‌లో పెరిగిన హింస

పాకిస్థాన్ : పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో మరోసారి నెత్తురు చిందింది. ఉత్తర వజీరిస్థాన్ జిల్లాలో సైనిక కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకుని పాకిస్థానీ తాలిబన్లు జరిపిన ఆత్మాహుతి దాడిలో 16 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పౌరులతో సహా మరో 24 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. శనివారం జరిగిన ఈ సంఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. స్థానిక ప్రభుత్వ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఒక ఆత్మాహుతి దళ సభ్యుడు పేలుడు పదార్థాలతో నింపిన వాహనాన్ని వేగంగా నడుపుకుంటూ వచ్చి సైనిక కాన్వాయ్‌ను ఢీకొట్టాడు. దీంతో భారీ పేలుడు సంభవించి సైనికులు ప్రయాణిస్తున్న వాహనాలు ధ్వంసమయ్యాయి. పేలుడు తీవ్రతకు సమీపంలోని రెండు ఇళ్ల పైకప్పులు కూలిపోయాయని, ఫలితంగా ఆరుగురు చిన్నారులు గాయపడ్డారని జిల్లాలోని ఒక పోలీస్ అధికారి

మిగతా 2లో



# మీడియా సంస్థలపై కేటీఆర్ ఫైర్..
# చట్టపరమైన చర్యలకు సిద్ధం

- కొన్ని మీడియా సంస్థలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర ఆగ్రహం తనపై, పార్టీపై విషం కక్కుతున్నారని తీవ్ర ఆరోపణలు
- అందరిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టమైన హెచ్చరిక వ్యక్తిత్వ హననంతో కుటుంబం, మిత్రులు ఆవేదన చెందుతున్నారని వెల్లడి
- ఈ దాడుల వెనుక ఎవరున్నారో తనకు తెలుసన్న కేటీఆర్ భౌతిక దాడికి ఆస్కారం లేదన్న కేటీఆర్

హైదరాబాద్ : ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఎన్నటికీ ఆస్కారం ఉండకూడదని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ సూచించారు. శాంతియుతంగా ఉండాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఫోన్ ట్యాపింగ్ పై ఒక ప్రైవేటు ఛానల్ ప్రసారం చేసిన కార్యక్రమంపై ఆగ్రహించిన బిఆర్ఎస్ కార్యకర్తలు ఆ ఛానల్ కార్యాలయంపై దాడి చేసి విధ్వంసం సృష్టించారు.. దీనిపై స్పందించిన కెటిఆర్ ఇటువంటి దాడులు మంచివి కాదంటూ తమ పార్టీ నేతలకు, కార్యకర్తలకు హితవు పలికారు.. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. రేవంత్‌రెడ్డి లాంటి నేతలు ఈ రాష్ట్రాన్ని నడిపిస్తుంటే, అబద్ధాలు, దుష్ప్రచారం అంశాలుగా సమాజంలో రోజువారి సాధారణ అంశాలుగా మారిపోతాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో భౌతిక

మిగతా 2లో

# సింగరేణి ప్రమాద బీమా పథకం
# దేశానికి ఆదర్శం : భట్టి విక్రమార్క



హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణిలో అమలు చేస్తున్న ఉచిత ప్రమాద బీమా పథకం కింద ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన ఒక కార్మికుని కుటుంబానికి రూ.1.20 కోట్ల బీమా సొమ్ము చెక్కును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అందచేశారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ చెక్కును మృతి చెందిన రామగుండం- 1 ఏరియాకు చెందిన స్పోర్ట్సు మెన్ పెంద్రి రంజిత్ కుమార్ భార్య శ్రీలతకు అందచేశారు. సింగ్రేణి కార్మికుడు పెంద్రి రంజిత్ కుమార్‌కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శాలరీ ఖాతా ఉంది. ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి నామినీగా ఉన్న భార్య శ్రీలత రూ.1.2 లక్షల ప్రమాద బీమా కింద చెల్లించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మిగతా 2లో

# బ్లేడ్ తో గొంతు కోసి
# హత్య చేసిన నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు .



సత్యమేవ జయతే/హత్నూర: బ్లేడుతో గొంతు కోసి పెట్రోల్ పోసి హత్య కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు జిన్నారం సీఐ నయీముద్దీన్ తెలిపారు, శనివారం జిన్నారం సీఐ నయీముద్దీన్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 25వ తేదీన కాసాల గ్రామ శివారు గల ఇప్పలకుంట లో పాక్షికంగా కాలిన గుర్తు తెలియని శవం లభ్యమైనట్లు హత్నూర పోలీసులు కేసు నమోదు చేసి, సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేపట్టగా హత్నూర మండల పరిధిలోని కాసాల గ్రామానికి చెందిన ఎరుకల శ్రీను 25 సం. తండ్రి సాయిలు వృత్తి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ కంపెనీలో పనిచేసుకుంటున్నాడని గుర్తించామని తెలిపారు, దీంతో కేసు దర్యాప్తు ముమ్మరం చేయడంతో ఎరుకల శీను అతని దూరపు బంధువైన దౌల్తాబాద్ గ్రామానికి చెందిన ఎరుకల మల్లేశం, వీరిద్దరూ గతంలో దొంగ తన కేసులో పాత నేరస్తులుగా గుర్తించినట్టు సీఐ తెలిపారు. వీరిద్దరి మధ్య పాత కేసు మరియు ఇతర తగాదాల ఉన్నట్లు తెలిపారు, ఈ తగాదాల ను మల్లేష్ మనసులో పెట్టుకున్న . శీను ని బ్లేడుతో గొంతు కోసి పెట్రోల్ పోసి చంపేశాడని నిందుతుడు మల్లేష్ ఒప్పుకున్నట్లు సీఐ నయీముద్దీన్ తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





జూరాల ప్రాజెక్టు 9వ స్పిల్‌వే గేటు వద్ద తెగిన రోప్స్



జూరాల గేటు నుండి లీకవుతున్న నీళ్లు

# జూరాలపై సర్కారు సైలెంట్!

5




# అంతరిక్షంలో 'భారత్ మాతా కీ జై'.. శుభాంశు శుక్లాతో మాట్లాడిన ప్రధాని మోదీ!

- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా
- శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ
- భారత మానవసహిత యాత్ర గగన్‌యాన్‌కు ఇది తొలి అడుగు అని పేర్కొన్న ప్రధాని అంతరిక్షం నుంచి చూస్తే భూమిపై సరిహద్దులే కనిపించవన్న శుక్లా

భారత అంతరిక్ష రంగంలో ఒక నూతన అధ్యాయం ఆరంభమైంది. భారత వాయుసేన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోకి అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. ఈ చారిత్రాత్మక సందర్భంలో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నాడు శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సంభాషణలో భాగంగా శుక్లా 'భారత్ మాతా కీ జై' అని నినదించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. శుభాంశు శుక్లా ప్రయాణం దేశ ప్రతిష్ఠను మరింత పెంచిందని కొనియాడారు. "మీరు మిషన్ కోసం భౌతికంగా దేశానికి దూరంగా ఉన్నప్పటికీ, 140 కోట్ల మంది భారతీయుల హృదయాలకు చాలా దగ్గరగా ఉన్నారు. మీ ఈ చారిత్రక యాత్ర

మిగతా 2లో

# గ్లోబల్ సిటీగా హైదరాబాద్.. శరవేగంగా అభివృద్ధి !

నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రభుత్వం తొలగించగా, ఆ తర్వాత ఆయన స్వయంగా స్పందించి చెరువుకు ఆనుకొని ఉన్న రెండు ఎకరాల స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించి నగర అభివృద్ధికి నిజమైన హీరోగా నిలిచారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. శనివారం నాడు పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధి విషయంలో ఎలాంటి ఆటంకాలనైనా అధిగమిస్తామని, కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని అభివృద్ధి చేసి తీరుతామని స్పష్టం చేశారు. కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నా అవి తాత్కాలికమేనని, వాటిని అధిగమించి ముందుకు సాగుతామని ఆయన అన్నారు. కంచ గచ్చిబౌలిలో కొత్త పరిశ్రమల ఏర్పాటు ద్వారా సుమారు 5 లక్షల కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దివంగత నేత పీజేఆర్ సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. హైదరాబాద్ నగరానికి కృష్ణా, గోదావరి జలాలను తీసుకురావడంలో పీజేఆర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. హైటెక్ సిటీ ఏర్పాటుకు పునాది వేసింది కూడా పీజేఆర్ అని అన్నారు. నేదురుమల్లి జనార్దన్ రెడ్డి శంకుస్థాపన చేయగా, చంద్రబాబు దానిని మరో స్థాయికి తీసుకెళ్లారని గుర్తు చేశారు. హైదరాబాద్ నగరం న్యూయార్క్, టోక్యో వంటి ప్రపంచ స్థాయి నగరాలతో పోటీపడాలని ఆకాంక్షించారు. 'రైజింగ్ తెలంగాణ-2047' లక్ష్య సాధన కోసం తమ ప్రభుత్వం ఒక యజ్ఞంలా పనిచేస్తోందని, దీనికి ఎంతమంది రాక్షసులు అడ్డుపడినా వెనుకాడేది లేదని ఆయన అన్నారు. ఈ లక్ష్య సాధనలో అందరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ హైదరాబాద్ కోసం తమ ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ఉందని రేవంత్ రెడ్డి వివరించారు. ఢిల్లీలో కాలుష్యం, చెన్నైలో వరదలు, బెంగళూరులో ట్రాఫిక్ సమస్యల నుంచి పాఠాలు నేర్చుకొని హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని అన్నారు. ఇందులో భాగంగా నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు డీజిల్ బస్సుల స్థానంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడతామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. నగరంలో వరద ముంపునకు నాలాలు, చెరువుల కబ్జాలే ప్రధాన కారణమని ముఖ్యమంత్రి విమర్శించారు. బతుకమ్మకుంటను కొందరు బీఆర్ఎస్ నేతలు కబ్జా చేస్తే తమ ప్రభుత్వం దానిని విడిపించిందని గుర్తు చేశారు. కేవలం అక్రమ నిర్మాణాలను మాత్రమే 'హైడ్రా' ద్వారా కూల్చివేసినట్లు స్పష్టం చేశారు.

**భారత్ ఫ్యూచర్ సిటీ.. నియోజకవర్గాల పునర్విభజన**

హైదరాబాద్‌పై పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించేందుకే 30 వేల ఎకరాల్లో 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. 2029లో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో శేరిలింగంపల్లి వంటి పెద్ద నియోజకవర్గాలు నాలుగుగా విడిపోయే అవకాశం ఉందని, దీనివల్ల అందరికీ అభివృద్ధిలో భాగస్వామ్యం లభిస్తుందని సీఎం వివరించారు.

# మీడియా సంస్థలపై కేటీఆర్ ఫైర్.. చట్టపరమైన చర్యలకు సిద్ధం


దాడులకు ఎన్నటికీ ఆస్కారం ఉండకూడదని సూచించారు. శాంతియుతంగా ఉండాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కాగా, కొన్ని మీడియా సంస్థలు, జర్నలిస్టుల వ్యవహారశైలిపై తీవ్రంగా మండిపడ్డారు కేటీఆర్. తనపై, తమ పార్టీ నాయకత్వంపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కొన్ని నెలలుగా కొందరు వ్యక్తులు జర్నలిస్టుల ముసుగులో తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా పదేపదే ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "జర్నలిస్టుల ముసుగులో కొందరు దుర్మార్గులు గత కొన్ని నెలలుగా నాపైనా, మా పార్టీ నాయకత్వంపైనా విషం చిమ్ముతున్నారు" అని ఆయన అన్నారు. ఇలాంటి అభిప్రాయాలను, ఉనికిని తాను ఏమాత్రం ఖాతరు చేయనని ఆయన తేల్చి చెప్పారు. అయితే, ఈ నిరంతర వ్యక్తిగత దూషణల వల్ల తన కుటుంబ సభ్యులు, స్నేహితులు, పార్టీ సహచరులు మానసికంగా వేదనకు గురవుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణంగానే తాను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నానని ఆయన తెలిపారు. ఇలాంటి రాతలు రాస్తున్న ప్రతి ఒక్కరిపై కేసులు పెడతానని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల వెనుక ఎవరున్నారనే విషయంపై కూడా కేటీఆర్ స్పందించారు. "ఈ వ్యవస్థీకృత దాడుల వెనుక ఎవరున్నారో నాకు తెలుసు. వారిని కూడా తగిన విధంగా ఎదుర్కొంటాను" అని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొన్ని మీడియా సంస్థలు, జర్నలిస్టుల వ్యవహారశైలిపై తీవ్రంగా మండిపడ్డారు. తనపై, తమ పార్టీ నాయకత్వంపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కొన్ని నెలలుగా కొందరు వ్యక్తులు జర్నలిస్టుల ముసుగులో తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా పదేపదే ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "జర్నలిస్టుల ముసుగులో కొందరు దుర్మార్గులు గత కొన్ని నెలలుగా నాపైనా, మా పార్టీ నాయకత్వంపైనా విషం చిమ్ముతున్నారు" అని ఆయన అన్నారు. ఇలాంటి అభిప్రాయాలను, ఉనికిని తాను ఏమాత్రం ఖాతరు చేయనని ఆయన తేల్చి చెప్పారు. అయితే, ఈ నిరంతర వ్యక్తిగత దూషణల వల్ల తన కుటుంబ సభ్యులు, స్నేహితులు, పార్టీ సహచరులు మానసికంగా వేదనకు గురవుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణంగానే తాను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నానని ఆయన తెలిపారు. ఇలాంటి రాతలు రాస్తున్న ప్రతి ఒక్కరిపై కేసులు పెడతానని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల వెనుక ఎవరున్నారనే విషయంపై కూడా కేటీఆర్ స్పందించారు. "ఈ వ్యవస్థీకృత దాడుల వెనుక ఎవరున్నారో నాకు తెలుసు. వారిని కూడా తగిన విధంగా ఎదుర్కొంటాను" అని ఆయన స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో భారత రాష్ట్ర సమితి అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై దురుద్దేశపూర్వకంగా ఫేక్ వార్తలు ప్రసారం చేసిన మహా టీవీకి బిఆర్ఎస్ లీగల్ నోటీసులు జారీ చేసింది. బిఆర్ఎస్ నాయకత్వంతోపాటు కెటిఆర్‌పై జర్నలిజం ముసుగులో మహాటీవీ మేనేజ్‌మెంట్ వ్యక్తిగతంగా విషం చిమ్ముతుండడంతో పార్టీ ఈ నోటీసులు ఇచ్చింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొన్ని రోజుల నుంచి తప్పుడు థంబ్ నెయిల్స్‌తో మహాటీవీ వార్తలు ప్రసారం చేస్తున్నదని, ఈ విషయంలో పలుమార్లు పార్టీ విజ్ఞప్తులు చేసినా కూడా మహా టీవీ ఎడిటోరియల్ విధానంలో మార్పు రాలేదని పార్టీ తెలిపింది.బిఆర్ఎస్ పార్టీకి, నాయకులకు చెడ్డపేరు తీసుకొచ్చేందుకు ప్రత్యేకంగా రూపొందించిన అసత్య కథనాలను ప్రసారం చేయడాన్ని మహాటీవీ ఆపలేదని, ఫేక్‌న్యూస్‌లు, అసత్య ఆరోపణలను తమ యూట్యూబ్ ఛానల్‌తో విస్తృతంగా ప్రచారం చేయడాన్ని కొనసాగించిందని పేర్కొంది. తన యూట్యూబ్ ఛానల్‌లో తప్పుడు థంబ్‌నెయిల్స్ పెట్టి బిఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత దూషణలు, అవమానకరమైన కథనాలను మహా టీవీ ప్రసారం చేసిందని తెలిపింది. బిఆర్ఎస్ నాయకులపై గతంలో అభ్యంతరమైన వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేతలు, చట్టవ్యతిరేక ప్రసారాలు చేసిన యూట్యూబ్ ఛానెల్స్‌కు పార్టీ నోటీసులు ఇవ్వగా, కొన్నింటిలో కోర్టులు గట్టి హెచ్చరికలు జారీ చేశాయి. మంత్రి కొండా సురేఖ వ్యవహారంలో బిఆర్ఎస్ చేసిన పరువు నష్టం దావా (రూ.100 కోట్లు)తో పాటు క్రిమినల్ డిఫమేషన్ కేసును విచారించిన కోర్టు ఆమెను మందలించిన విషయం తెలిసిందే. అంతేకాక ఎన్నికల సంఘం కూడా ఆమెకు హెచ్చరికలు జారీ చేసింది. తాజాగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభుత్వంలోని కొందరు నాయకులతో చేతులు కలిపిన మహాటీవీ, బిఆర్ఎస్ పార్టీ పైన, నేతల పైన అడ్డగోలుగా దుష్ప్రచారం చేయడం పట్ల స్పందిస్తూ శనివారం లీగల్ నోటీసులు పంపినట్లు పార్టీ తెలిపింది.

# హుర్రే.! ట్రంప్ మామ గుడ్‌న్యూస్ చెప్పేశాడోచ్.. ఇది కదా కావాల్సింది..!



అమెరికా నుండి భారతదేశానికి డబ్బు పంపడం సులభతరం అవుతుంది. ఎందుకంటే అమెరికా సెనేట్ వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లులోని రెమిటెన్స్ ముసాయిదాలో మార్పులు చేసింది. రెమిటెన్స్‌పై ప్రతిపాదిత పన్నును 3.5 శాతం నుండి 1 శాతానికి తగ్గించాలని నిర్ణయించారు. బిల్లు చట్టంగా మారితే, భారతదేశానికి డబ్బు పంపే వారికి ఇది చాలా ప్రయోజనం చేకూరుస్తుంది. అమెరికాలో నివసిస్తున్నలు ఒక భారీ ఉపశమన వార్త ఇది. వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ చట్టం కొత్త ముసాయిదాలో, రెమిటెన్స్ పన్నును 3.5% నుండి కేవలం 1% కు తగ్గించారు. గతంలో, ఈ బిల్లులో 5% పన్ను నిబంధన ఉండేది. తరువాత దానిని 3.5% కి తగ్గించారు. ఇప్పుడు సెనేట్ తాజా వెర్షన్‌లో, దీనిని 1% కు తగ్గించారు. బిల్లు చట్టంగా మారిన తర్వాత భారతదేశానికి డబ్బు పంపే వారికి ఇది చాలా ప్రయోజనం చేకూరుస్తుంది. కొత్త నిబంధనల ప్రకారం, ఈ పన్ను 31 డిసెంబర్ 2025 తర్వాత జరిగే కొన్ని బదిలీలపై మాత్రమే విధించడం జరుగుతుంది. మంచి విషయం ఏమిటంటే బ్యాంకుల లేదా ఆర్థిక సంస్థల ఖాతాల నుండి చేసిన బదిలీలు, అమెరికాలో జారీ చేసిన డెబిట్ లేదా క్రెడిట్ కార్డుల తో చేసిన చెల్లింపులపై ఈ పన్ను విధించడం జరుగుతుంది. అంటే, రోజువారీ చెల్లింపులో ఎక్కువ భాగం ఈ పన్ను పరిధికి వెలుపల ఉంటాయి. మొదట ఈ బిల్లు వార్త అమెరికాలో నివసిస్తున్న భారతీయులను ఆందోళనకు గురిచేసింది. ఎందుకంటే వారు తమ కుటుంబానికి సహాయం చేయడానికి లేదా పెట్టుబడి కోసం భారతదేశానికి డబ్బు పంపడం సర్వసాధారణం. 2023 డేటా ప్రకారం, 29 లక్షలకు పైగా భారతీయులు అమెరికాలో నివసిస్తున్నారు. ఇది అక్కడ రెండవ అతిపెద్ద విదేశీ జనాభా. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకారం, 2024లో అమెరికా నుండి భారతదేశానికి దాదాపు 32 బిలియన్ డాలర్లు (మొత్తం చెల్లింపులలో దాదాపు 27.7%) పంపడం జరిగింది. అటువంటి పరిస్థితిలో, పన్ను పెరుగుదల కారణంగా నష్టపోయే అవకాశం ఉంది. ఈ బిల్లు ప్రకారం, అధిక నైపుణ్యం కలిగిన నిపుణులు, విద్యార్థులు, గ్రీన్ కార్డ్ హోల్డర్లు వంటి పౌరులు కాని వారిపై మాత్రమే పన్ను విధించడం జరుగుతుంది. విద్యార్థులు గ్రాడ్యుయేషన్ తర్వాత పార్ట్ టైమ్ ఉద్యోగాలు లేదా ఇంటర్న్‌షిప్‌ల నుండి సంపాదించిన డబ్బును భారతదేశానికి పంపితే, దానిపై కూడా పన్ను విధించవచ్చు. ఈ పన్ను ఖాతాలలో డిపాజిట్లు, రియల్ ఎస్టేట్ కొనుగోలు లేదా కార్పొరేట్ మొబిలిటీ ప్రోగ్రామ్‌లను కూడా ప్రభావితం చేయవచ్చు. 1% పన్ను చెల్లింపుల ఖర్చును తగ్గించినప్పటికీ, కొంతమంది ఇప్పటికీ తక్కువ డబ్బును పంపవచ్చు. ముఖ్యంగా భారతదేశంలోని వారి కుటుంబాలకు క్రమం తప్పకుండా సహాయం చేసేవారు లేదా ఆస్తి, పెట్టుబడులకు డబ్బు పంపేవారు వస్తారు. అయితే, బ్యాంక్ బదిలీలు, కార్డ్ చెల్లింపులపై పన్ను లేకపోవడం వల్ల చాలా మందికి ఉపశమనం లభిస్తుంది. ఈ పన్ను డిసెంబర్ 31, 2025 నుండి వర్తిస్తుంది. అప్పటికి, తమ ఆర్థిక ప్రణాళికలను సమీక్షించుకోవడానికి సమయం దొరుకుతుంది. మొత్తంమీద, పన్ను తగ్గింపు కారణంగా, అమెరికా నుండి భారతదేశానికి డబ్బు పంపడం ఇప్పుడు మునుపటి కంటే సులభం, చౌకగా మారబోతుంది. మరిన్ని జాతీయ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

# ఈ సారి ఐదు దేశాల పర్యటనకు ప్రధాని మోదీ.. పూర్తి వివరాలు ఇవే!



భారత ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. జూలై 2 నుంచి 9 వరకు ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల పర్యటనలో ప్రధానిమోదీ బిజి బిజీగా గడపనున్నారు. జూలై మొదటి వారంలో బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు హాజరుకానున్నారు. ప్రధాని మోదీ వచ్చే నెలలో వారం రోజులపాటు ఐదు దేశాల్లో పర్యటించనున్నారు. జూలై 2 నుంచి 9 వరకు ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల పర్యటనలో ప్రధాని మోదీ బిజిబిజీగా గడపనున్నారు. జూలై 02-03 తేదీల్లో ఘనాలో పర్యటించనున్న ప్రధాని మోదీ తొలిసారిగా ప్రధాని హోదాలో అక్కడికి వెళ్తున్నారు. మూడు దశాబ్దాల తరువాత ఘనాలోని పర్యటిస్తున్న భారత ప్రధానిగా మోదీ నిలవనున్నారు. ఘనాతో ఆర్థిక, ఇంధన, రక్షణ రంగాల్లో ద్వైపాక్షిక ఒప్పందాలపై ఘనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ చర్చలు జరపనున్నారు. పశ్చిమ ఆఫ్రికా రాష్ట్రాల ఆర్థిక సంఘం, ఆఫ్రికన్ యూనియన్‌తో భారతదేశ సంబంధాలను బలోపేతం చేయడానికి, ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పెంపొందించడానికి ప్రధాని పర్యటన ఉపయోగపడనుంది.

**జూలై 03, 04 తేదీల్లో ట్రినిడాడ్ టొబాగో పర్యటన**

రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రధాని కమ్లా పెర్సాద్-బిస్సెసర్ ఆహ్వానం మేరకు జూలై 03 %-% 04, తేదీల్లో ట్రినిడాడ్ %ం% టొబాగోలో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ప్రధాని మోదీ ఈ పర్యటనకు వెళ్లడం ఇదే మొదటి సారి. 1999 తర్వాత ఒక ప్రధాన మంత్రి స్థాయిలో చేస్తున్న మొదటి ద్వైపాక్షిక పర్యటన. ట్రినిడాడ్ టొబాగో అధ్యక్షురాలు క్రిస్టీన్ కార్లా కంగాలూ, ప్రధాని కమ్లా పెర్సాద్-బిస్సెసర్‌తో ప్రధాని చర్చలు జరపనున్నారు. తర్వాత పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. ప్రధాని మోదీ సందర్శన రెండు దేశాల మధ్య లోతైన, చారిత్రక సంబంధాలకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని విదేశాంగ శాఖ వెల్లడించింది.

**జూలై 4- 5 తేదీల్లో అర్జెంటీనా పర్యటన**

ఇక జూలై 4- 5 తేదీల్లో అర్జెంటీనాలో పర్యటించనున్నారు ప్రధాని మోదీ. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు,ప్రజా సంబంధాల వంటి కీలక రంగాలలో భారతదేశం-అర్జెంటీనా భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించే మార్గాలపై ఆదేశ అధ్యక్షుడు మిలేతో ప్రధాని మోదీ చర్చలు జరపనున్నారు. దీంతో పాటు రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై కూడా ఆయన చర్చించనున్నారు. ప్రధానమంత్రి ద్వైపాక్షిక పర్యటన భారతదేశం అర్జెంటీనా మధ్య బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ వెల్లడించింది.

**జూలై 5-8 తేదీల్లో బ్రెజిల్ పర్యటన**

ఇక జూలై 5-8 తేదీల్లో ప్రధాని మోదీ బ్రెజిల్‌లో పర్యటించను న్నారు. ఫెడరేటివ్ రిపబ్లిక్ ఆఫ్ బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డ సిల్వా ఆహ్వానం మేరకు 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ప్రపంచ పాలన సంస్కరణ, శాంతి భద్రత, బహుపాక్షికతను బలోపేతం చేయడం, కృత్రిమ మేధస్సు, బాధ్యతాయుతమైన ఉపయోగం, వాతావరణ చర్య, ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక విషయాలతో సహ కీలకమైన ప్రపంచ అంశాలపై అభిప్రాయాలను బ్రిక్స్ సమావేశంలో ప్రధాని మోదీ పంచుకుంటారు. అనంతరం బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో భాగంగా అనేక దేశాల అధినేతలతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక సమావేశాలు జరపనున్నారు. బ్రెజిల్ అధికారిక పర్యటనలో బ్రెసిలియాకు వెళ్లి బ్రెజిల్ అధ్యక్షుడు లూలాతో ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, రక్షణ, శక్తి, అంతరిక్షం, సాంకేతికత, వ్యవసాయం, ఆరోగ్యం, ప్రజా సంబంధాలతో సహా పరస్పర ఆసక్తి ఉన్న రంగాలలో రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తృతం చేయడంపై భారత్- బ్రెజిల్ మధ్య చర్చలు జరుగనున్నాయి.

**జూలై 9న నమీబియా పర్యటన..**

ఇక జూలై 9న రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ నెటుంబో నంది-న్డైత్వా ఆహ్వానం మేరకు నమీబియాలో ప్రధాని మోదీ పర్యటిస్తారు. మొదటి సారి నమీబియాకు వెళ్తున్న ప్రధాని మోదీ ఆ దేశ అధ్యక్షుడు నంది-న్డైత్వాతో ద్వైపాక్షిక చర్చలు జరుపనున్నారు. నమీబియా వ్యవస్థాపక పితామహుడు మొదటి అధ్యక్షుడు దివంగత డాక్టర్ సామ్ నుజోమాకు నివాళులర్పించిన తర్వాత నమీబియా పార్లమెంటులో ప్రధాని ప్రసంగం ఉండనుంది. నమీబియాలో భారతదేశానికి ఉన్న బహుముఖ లోతైన సంబంధాలను ప్రధాని పర్యటన పునరుద్ఘాటించనుంది. ఈ విధంగా వారం రోజులపాటు ఐదు దేశాల్లో బిజి బిజీగా ప్రధాని మోదీ పర్యటన సాగనుంది.మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత అనేక ప్రపంచ దేశాల్లో పర్యటిస్తూ దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటేందుకు దేశ విదేశాంగ విధానాన్ని బలపరుస్తూ ముందుకు సాగుతున్నారు.

## పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి...

# 16 మంది సైనికుల మృతి

వెల్లడించారు. మొదట మృతుల సంఖ్య 13గా ఉన్నప్పటికీ, ఆ తర్వాత 16కి పెరిగినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఈ ఆత్మాహుతి దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్లు పాకిస్థానీ తాలిబన్‌కు చెందిన హఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్ ప్రకటించుకుంది. 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు తిరిగి అధికారం చేపట్టినప్పటి నుంచి పాక్ సరిహద్దు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు గణనీయంగా పెరిగాయి. తమ భూభాగం నుంచి ఉగ్రవాదులు దాడులకు పాల్పడుతున్నారని పాకిస్థాన్ పదేపదే ఆఫ్ఘనిస్థాన్‌పై ఆరోపణలు చేస్తోంది. అయితే, ఈ ఆరోపణలను కాబూల్‌లోని తాలిబన్ ప్రభుత్వం ఖండిస్తూ వస్తోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ గ్రూపులు జరిపిన దాడుల్లో సుమారు 290 మంది మరణించారని, వీరిలో అత్యధికులు భద్రతా సిబ్బందేనని ఏఎఫ్‌పీ వార్తా సంస్థ గణాంకాలు చెబుతున్నాయి. తాజా ఘటనతో సరిహద్దు ప్రాంతాల్లో భద్రతాపరమైన ఆందోళనలు మరింత తీవ్రమయ్యాయి.

## సింగరేణి ప్రమాద బీమా పథకం

# దేశానికి ఆదర్శం : భట్టి విక్రమార్క

మాట్లాడుతూ సింగరేణి సంస్థలో అమలు చేస్తున్న రూ.1.2 కోట్ల ప్రమాద బీమా పథకం ప్రభుత్వ రంగ సంస్థలకే గాక అన్ని రాష్ట్రాలకు ఆదర్శ ప్రాయమైందన్నారు. అనుకోని ప్రమాదంలో కార్మికుడు మృతి చెందినట్లయితే వారి కుటుంబం వీధిన పడకుండా ఆర్థిక భరోసా కల్పించడం కోసం ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. మృతుని కుటుంబానికి త్వరలో కారుణ్య నియామక పత్రాలు అందచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ ఎన్.బలరాం, రెడ్కో వైస్ ఛైర్మన్, ఎండీ అనీల, ఎస్‌బీఐ డీజీఎం నీలాక్షి సింగ్, రీజనల్ మేనేజర్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డి ఎం సుభాని పాల్గొన్నారు.

## ప్రియాంక జీ.. రేవంత్‌కు

# మొట్టికాయలు వేయాల్సిందే : హరీశ్ రావు

పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ తరపున యువతకు సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్షా 62 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు.

**ప్రియాంక జీ.. సీఎంకు మొట్టికాయలు వేయాలి..**

ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రానికి వచ్చిన ప్రియాంక గాంధీ ఏడాదిలోపు అన్ని ఉద్యోగాల భర్తీకి మాటిస్తున్నానని చెప్పారనే విషయాన్ని హరీశ్ రావు గుర్తు చేశారు. అదేవిధంగా ఐదు అంశాలతో కూడిన యూత్ డిక్లరేషన్ ను ఆమె చేతుల మీదుగా విడుదల చేయించారని తెలిపారు. యువత ఉద్యోగాలు ఇస్తా అని చెప్పి బాధ్యత తీసుకున్న ప్రియాంక గాంధీ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. ఇరవై నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌పై ఎలాంటి ప్రకటన చేయడం లేదని.. ఈ విషయంలో గాంధీల కుటుంబ గౌరవం, పరువు పోతోందని ప్రియాంక, సీఎం రేవంత్‌కు రెండు మొట్టికాయలు వేసి అడగాలని సూచించారు. యూత్ డిక్లరేషన్‌లో ఐదు అంశాలు చెప్పారని.. అందులో ఏ ఒక్కటి అమలు కాలేదని ఆక్షేపించారు. అమరుల కుటుంబాలకు నెలకు రూ.25 వేల పెన్షన్, ఉద్యోగం అన్నారని.. అందుకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు అధికారంలోకి వచ్చిన తొలి యేడులోని ఇస్తామని చెప్పి మోసం చేశారని ధ్వజమెత్తారు. యువతులకు స్కూటీలు ఇస్తామని చెప్పి.. ధోఖా చేశారని ఆరోపించారు.

## అంతరిక్షంలో 'భారత్ మాతా కీ జై'..

# శుభాంశు శుక్లాతో మాట్లాడిన ప్రధాని మోదీ!

ఒక నూతన శకానికి నాంది పలుకుతుంది. ఇది మన దేశ మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్'కు మొదటి అడుగు వంటిది. అంతరిక్షాన్ని అన్వేషించాలనే భారత విద్యార్థుల ఆకాంక్షలకు మీ విజయం మరింత బలాన్నిస్తుంది" అని శుక్లాను ఉద్దేశించి ప్రధాని అన్నారు. ఈ ప్రయాణం వికసిత భారత్ లక్ష్యానికి నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రధాని ప్రశంసలకు శుభాంశు శుక్లా వినమ్రంగా స్పందించారు. ఇది తన ఒక్కడి విజయం కాదని, యావత్ భారతదేశం సాధించిన సమష్టి విజయమని అన్నారు. "భారతక్కు ప్రాతినిధ్యం వహించడం నాకు గర్వకారణంగా ఉంది. ఇక్కడి నుంచి మన దేశాన్ని మొదటిసారి చూసినప్పుడు, మ్యాప్‌లో చూసిన దానికంటే ఎంతో పెద్దదిగా, మహోన్నతంగా కనిపించింది. ఈ భూమి అంతా ఒకే ఇల్లు, మనమంతా ఒకే కుటుంబం అనే భావన కలుగుతోంది. ఇక్కడి నుంచి చూస్తే దేశాల మధ్య సరిహద్దులు, విభజన రేఖలు కనిపించవు, అంతా ఏకత్వమే కనిపిస్తుంది" అని తన అనుభూతిని పంచుకున్నారు. అమెరికాకు చెందిన యాక్సియం-4 మిషన్‌లో భాగంగా భారత వాయుసేనకు చెందిన శుభాంశు శుక్లా అంతరిక్షంలోకి వెళ్లారు. ఆయనతో పాటు అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్, పోలండ్‌కు చెందిన స్లావోస్ ఉజ్నాన్స్కీ-విస్నీవ్‌స్కీ, హంగేరీకి చెందిన టిబర్ కపు ఈ బృందంలో ఉన్నారు.

# ఓ ఫోన్‌కాల్‌తో చిక్కుల్లో లేడి ప్రధాని

తనకు సాయం అందడం లేదని చెప్పడం తీవ్ర వివాదానికి దారితీసింది. ఇటీవలి ఓ సరిహద్దు వివాద పరిష్కారంలో కూడా ఆమె అసమర్థంగా వ్యవహరించారని విమర్శలు వెల్లువెత్తాయి. ఆమె కాంబోడియా నేతతో బహిరంగంగా ధోరణిలో మాట్లాడటం వంటి విషయాలతో స్థానికులలో ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం అవుతోంది. థాయ్‌లాండ్ అంతటా ఇప్పుడు ఫోన్‌కాల్ రికార్డు మార్మోగుతోంది. బ్యాంకాక్‌లో నిరసనకారులు జాతీయ జెండాలతో , పలు గుర్తులతో వీధుల్లోకి వచ్చారు. విజయస్మారక స్థలి వద్ద గుమికూడిన వారు జాతీయ గీతాలు ఆలపనలతో గడిపారు. నృత్యాలతో వీధులు దద్దరిల్లాయి. ఏ నేతకు అయినా జాతీయతా భావం అత్యవసరం అని, ఇదే పాలకులకు ఉండాల్సిన కీలక లక్షణం అని నిరసనకారులు తెలిపారు. ప్రధాని తక్షణం రాజీనామా చేయాలని నినదించారు. బలహీనమైన ప్రధానితో జాతి ఆత్మవిశ్వాసం దెబ్బతింటుందని దూర ప్రాంతం నుంచి బ్యాంకాక్‌కు వచ్చిన ఓ గైడ్ తెలిపారు.

## ఆశ్రితుల స్టేడియంపై దాడులు..

# రక్తసిక్త గాజాలో 49 మంది మృతి

మైళ్ల దూరం నడిచి బస్తాల ప్యాకెట్ల కోసం వెళ్లాల్సి వస్తోంది. అనేక చోట్ల అన్నార్తులు, దాహార్తుల మధ్య కొట్లాటలు జరుగుతున్నాయి . ఈ దశలోనే తిరిగి దాడులు జరిగాయని ఇక్కడి ఆరోగ్య శాఖ సిబ్బంది తెలిపింది. గాయపడి చికిత్సకు వస్తున్న వారితో ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. గాజా స్టేడియం వద్ద జరిగిన దాడిలో కనీసం 12 మంది మృతి చెందారు. నిర్వాసితుల ఆశ్రయ కేంద్రంగా ఉన్న ఈ స్టేడియంపై బాంబుల వర్షం కురిపించారని స్థానిక అధికారులు తెలిపారు. షిఫా ఆసుపత్రి పరిసరాల్లో హృదయవిదారక దృశ్యాలు నెలకొన్నాయి. వచ్చే వారంలోనే గాజా పూర్తి స్థాయిలో శాంతిస్తుందని, ఇరుపక్షాల మధ్య కచ్చితంగా చర్యలు నిలిచిపోతాయని ఇటీవలే ట్రంప్ ప్రకటించారు.

సత్యమేవ జయతే



## విప్లవోద్యమ నేత డీవీ ఆశయాలను కొనసాగిద్దాం



సత్యమేవ జయతే - కొత్తగూడెం కొత్తగూడెం : విప్లవోద్యమ నేత, శ్రామికవర్గ యోధుడు, ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి డి.వి.కృష్ణ ఆశయాలు కొనసాగించాలని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెంలో పార్టీ కార్యాలయంలో డి.వి. కృష్ణ మూడో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించి మాట్లాడారు. కృష్ణ మార్క్సిస్టు-లెనినిస్టు సైద్ధాంతిక, రాజకీయ దృక్పథం, విధానం నిండుగా కలిగినవాడని, నిర్మాణ దక్షుడని, అత్యంత ఆదర్శవంతమైన ఆచరణ గలవాడని కొనియాడారు. లేబర్ డిపార్ట్‌మెంట్‌లో చేస్తున్న ఉద్యోగం వదిలి 1969-70ల నుంచి విప్లవ బాటలో సుదీర్ఘంగా 52 ఏండ్లకు పైగా ధృఢంగా నిలబడి నడిచిన ఆయన ఉద్యమ స్ఫూర్తి అందరికి ఆదర్శమని తెలిపారు.

1980ల నుంచే విప్లవ కమ్యూనిస్టు ఉద్యమంలోని ఆచరణకు సాధ్యంకాని విషయాలనూ, రాజకీయ, సైద్ధాంతిక లోపాలనూ ఎత్తిచూపుతూ ఎంతో దృఢంగా పోరాడిన నాయకుడన్నారు. ఒక్క సైద్ధాంతిక వేత్తగానే కాకుండా, నిజామాబాద్ జిల్లాలో కుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాటాన్ని నిర్మించాడని, బీడీ కార్మికోద్యమాన్ని, రైతాంగ ఉద్యమాన్ని నిర్మించినట్లు చెప్పారు. సిరిసిల్లా ఉద్యమానికి పునాదిగా నిలిచిన నిమ్మపల్లి పోరాటాలు నిర్మించినవాడని, ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుతూ సోషలిస్ట్ సమాజ స్వప్నాలతో ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జాటోత్ కృష్ణ ,అమరలపూడి రాము, రూపిరెడ్డి మధుసూధన్‌రెడ్డి, జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ, డివిజన్ నాయకులు ఎం.రాజశేఖర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు పిండ ప్రదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




సత్యమేవ జయతే - ఖమ్మం ఖమ్మం : ఈ నెల 30న కాంగ్రెస్ పార్టీకి నిర్వహించే పిండ ప్రదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పాల్వంచ పట్టణాధ్యక్షుడు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేశ్ పటేల్, జిల్లా మహిళా నాయకురాలు కాలేరు సింధు తపస్వి పిలుపునిచ్చారు. శనివారం పాల్వంచలో జరిగిన పార్టీ సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా వెంకటేశ్వరరావు పిలుపు మేరకు ఈ నెల 30వ తేదిన ములకలపల్లి మండలం, పూసుగూడెం గ్రామం దగ్గర గల సీతారామ ప్రాజెక్ట్ పంప్‌హౌజ్ 2 వద్ద కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను సస్యశ్యామలం చేయాలని, రైతాంగాన్ని ఆదుకోవాలనే లక్ష్యంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అమ్మగారిపల్లి వద్ద సీతారామ ప్రాజెక్టును మొదలుపెట్టి 18 వేల కోట్ల రూపాయలతో సుమారు 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయాల్సిన కాంగ్రెస్ సర్కార్ 18 నెలలుగా ఈ ప్రాజెక్టును పట్టించుకోవడం మానేసిందని విమర్శించారు. అంతేకాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించినటువంటి ఈ ప్రాజెక్ట్ సాగునీటిని ఈ జిల్లా రైతులకు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రులు వారు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి నియోజకవర్గాలకు, నల్లగొండ జిల్లాకు తరలించుకపోవడం బాధాకరమన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎటువంటి సాగునీరు అందుబాటులో లేదని, సీతారామ ప్రాజెక్టు నీరు వస్తేనే ఇక్కడి రైతులకు సాగునీరు అందుతుందన్నారు. కావునా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి సాగునీరు అందించిన తర్వాతే ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు తీసుకువెళ్లాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ 30వ తేదీన కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రదాన కార్యక్రమం, అనంతరం జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు కలిసి ప్రతిరోజు తీవ్ర ఆందోళనలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, కొత్తచెరువు హర్షవర్ధన్, కొట్టే రాఘవేంద్ర (రవి), ఆలకుంట శోభన్, గంగాధరి పుల్లయ్య, తోట లోహిత్ సాయి, దరిమెళ్ల మురళీకృష్ణ, గిద్దలూరి శివసాయి, కూరెల్లి మురళీమోహన్ పాల్గొన్నారు.

## : గల్ఫ్ ఎడారిలో వలస కార్మికుడి ఏడేళ్ల నిరీక్షణ




సత్యమేవ జయతే - వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : సౌదీ అరేబియాలో మరో వలస కార్మికుడి జీవితం చిద్రమౌతుంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూర్ గ్రామ వాసి తాళ్ళపల్లి ఈశ్వర్ సౌదీ అరేబియా దేశంలోని ఓ ఖర్జూర తోటలో వ్యవసాయ కూలీగా పనిచేస్తున్నాడు. ఏడేళ్ల క్రితం పొట్ట కూటికోసం గల్ఫ్ వెళ్ళిన ఈశ్వర్ మొదటగా హౌస్ డ్రైవర్‌గా పనిలో చేరాడు. కొద్ది నెలలకే అతను ఉద్యోగం కోల్పోయాడు. ఒకవైపు తీవ్రమైన ఎండలు, మరోవైపు ఒంటరితనం దేశం కాని దేశంలో ఏమి చేయాలో అర్థం కాలేదు. చివరకు ఖర్జూర తోటలో వ్యవసాయ కూలీగా పనిలో చేరాడు. ఎలాగైనా ఇంటికి వెళ్లాలని నిర్ణయించుకున్నప్పటికీ వచ్చేందుకు డబ్బులు చాలక అక్కడే ఉండిపోయాడు. ఏడేళ్ళు గడిచిపోవడంతో ఇంటికి వెళ్తాను అనే నమ్మకం పూర్తిగా సన్నగిల్లింది. తాను గల్ఫ్‌లో పడుతున్న బాధలను అతని భార్య, పిల్లలకు ఫోన్ చేసి చెప్పుకున్నాడు.దీంతో ఈశ్వర్ భార్య తాళ్ళపల్లి లత, ఆమె ఇద్దరు కుమార్తెలతో కలిసి హైదారాబాద్‌లోని ప్రవాసి ప్రజావాణిలో తన భర్తను స్వదేశానికి తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అర్జీ పెట్టింది. ఎన్ఆర్ఐ అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి స్వయంగా వెంట ఉండి వారికి దిశానిర్దేశం చేశారు. విషయం తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ జీఏడీ ఎన్ఆర్ఐ అధికారులతో మాట్లాడి సత్వరమే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈశ్వర్ పాస్ పోర్ట్ యజమాని వద్ద డిపాజిట్ చేయడం, వీసా, అఖామా గడువు ముగిసిపోవడం ఈశ్వర్ స్వదేశానికి తీసుకురావడానికి ప్రధాన సమస్యగా మారింది. కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన మహ్మద్ జబ్బార్ సౌదీలో సహకరించడంతో అతనికి కాస్త ఊరట లభించింది. తెలంగాణ ప్రభుత్వం రియాద్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదించి ఈశ్వర్‌ను స్వదేశానికి రప్పించాలని అతని భార్య లత విజ్ఞప్తి చేసింది. ఈశ్వర్‌ను స్వదేశానికి తప్పక తీసుకువస్తామని అతని భార్య లతకు మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు. ఈశ్వర్ రాక కోసం అతని కుటుంసభ్యులు వేచి చూస్తున్నారు.

# వంద రోజుల్లో వంద శాతం అక్షరాస్యత.. ఒకేసారి అక్షరాస్యులుగా మారిన 3462 మంది నిరక్షరాస్యులు



సత్యమేవ జయతే - మంచిర్యాల

మంచిర్యాల : మంచిర్యాల జిల్లాలోని ఏజన్సీ ప్రాంతమైన కాసిపేట మండలంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ప్రవేశ పెట్టిన వంద రోజుల్లో వంద శాతం అక్షరాస్యత కార్యక్రమం సక్సెస్ అయ్యింది. శనివారం ఒక్క రోజే కాసిపేట మండలంలో 3462 మంది నిరక్షరాస్యులకు పరీక్ష నిర్వహించి, మూల్యాంకనం చేయగా నిరక్షరాస్యులైన వారంతా అక్షరాస్యులుగా మారారు.

కాసిపేట మండలంలోని గ్రామ పంచాయతీల వారీగా అక్షరాస్యత కేంద్రాలను ఏర్పాటు చేసిన వంద రోజుల్లో వంద శాతం అక్షరాస్యత కార్యక్రమాన్ని చేపట్టడంతోపాటు కుట్టు శిక్షణ శిబిరాలు కూడా ఏర్పాటు చేశారు. రాత్రి బడుల్లో చదువు నేర్చుకున్న వయోజనులకు శనివారం ఒకేసారి ముత్యంపల్లి, ధర్మారావుపేట రైతు వేదికలతోపాటు గ్రామ పంచాయతీలవారీగా ఒకేసారి పరీక్షలకు ఏర్పాటు చేశారు.

మొత్తానికే చదువు రాని వారికి చదువు నేర్పించి..

వయస్సుతో తేడా లేకుండా వృద్ధుల నుంచి వయోజనులు అంతా ఉత్సాహంగా పరీక్షకు హాజరై తమ ప్రతిభ చూపారు. మొత్తానికే చదువు రాని వారికి చదువు నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దారు. ఈ మేరకు ముందుగా అధికారులు ప్రశ్నా పత్రాలను విడుదల చేసి వయోజనులకు పరీక్ష నిర్వహించారు. చదువుతోనే జ్ఞానం పెరుగుతుందని, దీని ద్వారా ఏదైనా సాధించే అవకాశాలు ఉంటాయని అధికారులు అవగాహన కల్పించారు. దూర గ్రామాల వయోజనులకు ప్రత్యేక వాహనాలు కూడా ఏర్పాటు చేసి కేంద్రాలకు వచ్చే విధంగా ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ చాతరాజుల దుర్గా ప్రసాద్, తహసీల్దార్ భోజన్న, ఆత్మ చైర్మన్ రౌత్ సత్తయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏవో చల్ల ప్రభాకర్, ఎంపీవో శేఖ్ సఫ్దర్ అలీ, డీఆర్పీ బండ శాంకరి, కొండ జనార్ధన్, అశోక్ రావు, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీ నారాయణ, జూనియర్ అసిస్టెంట్ తిరుపతి, ప్రధాన కార్యదర్శి మైదం రమేశ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోలేటి స్వామి, మేరుగు శ్రీనివాస్, ఇంగు నారాయణ, ఆయా పంచాయతీల కార్యదర్శులు, పలు శాఖల అధికారులు, వయోజన విద్యా వాలంటీర్లు, వయోజనులు భారీగా పాల్గొన్నారు.

# సిరిసిల్లలో బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు.. జిల్లాలో మళ్లీ పొలిటికల్ హీట్




సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ నేతలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సిరిసిల్ల నియోజకవర్గానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రాతినిధ్యం వహించడం, ఇటు సిరిసిల్ల, అటు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాన్ని ముచ్చెమటలు పట్టిస్తున్న కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ కాంగ్రెస్ నేతలు ఆరోపణలు, విమర్శలు, అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న విషయం తెలిసిందే. కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో సిరిసిల్ల నేతలు ఘాటుగా స్పందిస్తున్నారు. ఈ మేరకు శనివారం తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, పార్టీ యూత్ నేత అఫ్రోజ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాట్ల మధును ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌కు, అఫ్రోజ్‌ను తంగళ్లపల్లి పీఎస్‌కి తరలించారు. కాంగ్రెస్ నేత గజ్జెల కాంతం సిరిసిల్ల పర్యటన నేపథ్యంలో పోలీసులు ముందస్తుగా బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేసినట్లు సమాచారం.

కాగా, ఇటీవలే కేటీఆర్‌పై గాంధీభవన్‌లో ప్రెస్ మీట్ పెట్టి అనుచిత వ్యాఖ్యలు చేయగా, గజ్జెల కాంతం వ్యాఖ్యలపై సిరిసిల్లలో బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చచేశారు. ఆయన వ్యాఖ్యలను మాట్ల మధు, పార్టీలోని దళిత నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు సైతం వరుస ప్రెస్‌మీట్‌లు పెట్టడంతో హీట్ పెరిగింది. ఈ నేపథ్యంలో నేడు సిరిసిల్లలో గజ్జెల కాంతం పర్యటన నేపథ్యంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా బీఆర్ఎస్ నేతలని పోలీసుల ముందస్తు అరెస్టు చేయడం గమనార్హం. కాగా కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని, కాంగ్రెస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, బద్నాం చేస్తున్నారని, కేటీఆర్‌పై వ్యాఖ్యలను ఖండించిన తమను అరెస్టు చేస్తున్నారని మాట్ల మధు, - బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు.

- ఇల్లంతకుంటకు తరలిన బీఆర్ఎస్ నేతలు..

మాట్ల మధు అరెస్టు నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌కు తరలివెళ్లారు. ఆయనను పరామర్శించి, సంఘీభావం తెలిపారు. వీరిలో కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు నందగిరి భాస్కర్ గౌడ్ , కట్ట రవి,బొడ్డు శ్రీధర్, అలువాల సాయిరాం తదితరులు ఉన్నారు.

# రసమయిని విమర్శించే స్థాయి మీకు లేదు..

# ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు ఎక్కడ ఇచ్చారో చూపాలి



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని తెలుసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్ అన్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డితో కలిసి శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అనుమతులు తీసుకొని శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేసుకుంటే అడ్డుకునేందుకు ప్రయత్నించడం కాంగ్రెస్ చరిత్రలో లేదని, సిగ్గుచేటని రావుల రమేష్ అన్నారు. ఇప్పటినుండి తాము కూడా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను అడ్డుకుంటామని హెచ్చరించారు.

మేము తలుచుకుంటే మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక్క నిరసన కూడా తెలిపేవారు కాదని గుర్తు చేశారు. నియోజకవర్గంలో 5500 అప్లికేషన్లు వస్తే గ్రామానికి 20, 30 ఇండ్లు ఇస్తే అర్హులు ఎప్పుడు పూర్తవుతారని ప్రశ్నించారు. తాము ఇండ్లు వచ్చిన వారి గురించి అడగడం లేదని ఇండ్లు రాని అర్హులైన పేదవారికి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గ్రామాల్లో అనేకమంది అర్హులను విస్మరించారన్నారు. వికలాంగులు, పంచాయతీ కార్మికులకు ప్రత్యేక కోటా ఇస్తామని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని.. ఎక్కడ అమలు అవుతుందని ప్రశ్నించారు. నియోజకవర్గంలో తాము చేసిన అభివృద్ధి ఉన్నదని మీరు కొత్తగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం తప్ప ఏమీ లేదని స్పష్టం చేశారు. అభివృద్ధిపై చర్చకు సిద్ధమన్నారు.

రసమయి అవినీతి అని మాట్లాడే మీరు.. అవినీతి ఎక్కడ జరుగుతుందో నియోజకవర్గ ప్రజలకు తెలుసని స్పష్టం చేశారు. రసమయి బాలకిషన్ పై పిచ్చిపిచ్చి ఆరోపణలు, వాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వంతడుపుల సంపత్, పాశం అశోక్ రెడ్డి, పొన్నం అనిల్ గౌడ్, మాతాంగి లక్ష్మణ్, బోయిని తిరుపతి, కవంపల్లి పద్మ, కరివేద జనార్ధన్ రెడ్డి, సుదగోని సదయ్య గౌడ్, ఖమ్మం కృష్ణ, గడ్డి రమేష్, దేవేందర్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నవతరం, యువతరం చేతుల్లోనే దేశ భవిష్యత్..

# కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



సత్యమేవ జయతే - కోరుట్ల కోరుట్ల : దేశ భవిష్యత్తు నవతరం, యువతరం చేతుల్లోనే ఉందని, ఆడవాళ్లు మగవాళ్లు అనే బేధం లేకుండా ప్రతి ఒక్కరు తమ ప్రతిభను చాటుకొని ఉద్యోగాల్లో రాణించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. పట్టణంలోని కట్కం సంగయ్య ఫంక్షన్ హాల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జాబ్ మేళాకు హాజరైన నిరుద్యోగ యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.తెలంగాణలో యువతరం గళం ఎత్తితేనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు. కొత్త తరం తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు గడించేలా ముందుకు తీసుకెళ్లవలసిన అవసరం ఉందన్నారు. యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని తమ స్కిల్స్ ను ఉపయోగించి దేశ పునర్నిర్మాణానికి అవసరమైన మేధోసంపత్తిని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. జాబ్ ప్రొఫైల్స్ రోజురోజుకు మారిపోతున్నాయని కృత్రిమ మేదస్సు ద్వారా సరికొత్త ప్రపంచం ఆవిష్కరణం కానుందని తెలిపారు. 30 ఏళ్ల క్రితం చైనా, ఇండియా స్థూల ఉత్పత్తిలో తలసరి ఆదాయంలో సరి సమానంగా ఉండేవన్నారు. కాలక్రమమైన చైనా అభివృద్ధి చెందిన దేశంగా వృద్ధి సాధించిందన్నారు.భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం గానే మిగిలిపోయిందని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం అభివృద్ధి చెందాలంటే మహిళలు విద్య ,వైజ్ఞానిక, ఉద్యోగ రంగాల్లో రాణించాలన్నారు. జాబ్ మేళాలో ఏ ఉద్యోగం సాధించిన జాయిన్ కావాలని, హైదరాబాదులో మహిళలకు ఏ అవసరం ఉన్న తనను సంప్రదించాలని సాయం అందించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తొలిమెట్టు నుంచే మలీ మెట్టుకు చేరుకుంటామని, ఉన్నత ఉద్యోగంలో స్థిరపడేందుకు ఉద్యోగ అనుభవం దోహదం చేస్తుందని తెలిపారు.

చిన్న ఉద్యోగమని చూడకుండా వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కోరుట్ల నియోజకవర్గ యువతకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కాగా మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువత నుంచి భారీ స్పందన వచ్చింది. నియోజకవర్గానికి చెందిన సుమారు 3000 మంది యువతీ యువకులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.

75 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేసి కేటగిర్లవారీగా నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఐటీ, ఫార్మా, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాలకు చెందిన కంపెనీలు జాబ్ మేళాలో పాలుపంచుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చీటీ వెంకటరావు, దారిశెట్టి రాజేష్, ఫహీం, తోట నారాయణ, గుడ్ల మనోహర్, బట్టు సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన బస్ చార్జీలు తగ్గించాలి.. జెడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత



సత్యమేవ జయతే - జగిత్యాల జగిత్యాల : టోల్ ఛార్జిల పేరుతో కేంద్రం, బస్ పాస్, బస్ ఛార్జిలతో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని జగిత్యాల జెడ్పీ మాజీ ఛైర్ పర్సన్ దావ వసంత విమర్శించారు. పెంచిన బస్ పాస్, బస్ చార్జీలు తగ్గించాలనే డిమాండ్ తో జగిత్యాల ఆర్టీసీ డిపో ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి దావ వసంత ధర్నా నిర్వహించారు. పెంచిన చార్జీలు తగ్గించాలని కోరుతూ డిపో మేనేజర్కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలన తీరుకు భిన్నంగా ప్రజా పాలనే ధ్యేయంగా ముందుకు వెళ్తామని, మార్పు దిశగా అడుగులు వేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బస్ పాస్, బస్ ఛార్జిల ధరలు పెంచి నిరుపేద విద్యార్థుల తల్లితండ్రులపై ఆర్థిక భారం మోపిందని విమర్శించారు. అరు గ్యారంటీ లు, 420 హామీలతో గద్దెనెక్కి పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలపై భారం మోపడం దురదృష్టకరం అన్నారు. హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల నగరా మొగగానే రైతు భరోసా వేశారని, ఎగొట్టిన, ఇచ్చిన అర్హులకు అందని రైతు భరోసా నిధుల సంగతి ఏంటని వసంత రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

విద్యార్థుల కు అందించాల్సిన రూ.8వేల కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలు నేటికీ చెల్లించలేదని, బెస్ట్ అవైలబుల్ స్కూల్ లకు కోట్లల్లో నిధులు రావాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఇవన్నీ ఇలా ఉంటే ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందాన బస్ పాస్, బస్ ఛార్జిల పేరుతో భారం మోపడం సరికాదన్నారు. మహాలక్ష్మి పథకం లోని ఉచిత బస్ సౌకర్యం పై ప్రజలకే విరక్తి వచ్చే పరిస్థితి ఏర్పడిందని, బస్ ల సంఖ్యను తగ్గించి, ఉచిత ప్రయాణం అమలు చేస్తుండడంతో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని వసంత ఆరోపించారు.

స్కూటీలు జాడ లేదని, తులం బంగారం ఊసే లేదని, మహిళలకు రూ.2500/- పెన్షన్ నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు పోరాటం చేయడంతో పాటు, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ ముందుండి పోరాటం చేస్తుందని తేల్చిచెప్పారు. అంతేకాకుండా పాలన చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులపై విమర్శలు చేస్తూ పబ్బం గడుపుతోందని ధ్వజమెత్తారు.

- రాయికల్ కళాశాల వరకు బస్ నడపాలి

రాయికల్ పట్టణ శివారులోని ఇటిక్యాల సమీపంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే విద్యార్థులు కళాశాల వరకు ప్రయాణ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రింగ్ బస్ అనగా రాయికల్ మండలంలోని ఆలూరు, వీరాపూర్, ధర్మాజిపేట్, తాట్లావాయి, కట్కాపూర్, దావన్ పెల్లి, వస్తాపూర్, ఒడ్డె లింగాపూర్, కొత్త పేట్, మూట పెల్లి, భూపతిపూర్, రామోజీ పేట్, ఇటిక్యాల గ్రామాల మీదుగా బస్ సౌకర్యం కల్పిస్తూ, ప్రభుత్వ కళాశాల వరకు బస్ నడపాలని సైతం వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, పార్టీ మండల పట్టణ అధ్యక్షులు తుమ్మ గంగాధర్, బర్కం మల్లేష్, అనిల్, తెలు రాజు, మాజీ జడ్పీటీసీ మహేష్, మాజీ ప్రజా ప్రతినిధులు దేవేందర్ నాయక్, తురగ శ్రీధర్ రెడ్డి, బుర్ర ప్రవీణ్ గౌడ్, జక్కుల తిరుపతి, సాయి కుమార్, మహేందర్, సీనియర్ నాయకులు కమలాకర్ రావు, గంగారెడ్డి,సాగి సత్యం రావు, చింతల గంగాధర్, నక్క గంగాధర్, ఎల్లా రాజన్న, కిషోర్, చాంద్, గంగిపెల్లి వేణు, రాజేందర్ గౌడ్, ఆదిరెడ్డి శ్రీను, ముత్తయ్య ప్రమోద, మూలాస్తం శివ ప్రసాద్, మహిళా నాయకులు అనురాధ, లక్ష్మి, సులోచన, యూత్ నాయకులు హరీష్, సన్నిత్ రావు, గంగారెడ్డి, ప్రతాప్, మధుకర్, ప్రణయ్, మదన్ పుధరి శ్రీను, మోహన్, షఫీ, బాలే చందు, భగవాన్, నవీన్, నరేష్, ముకిడ్, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్వాలిటీ 'కంట్రోల్' తప్పుతోందా?

# రామగుండం బల్దియాలో విచిత్ర పరిస్థితి

**- కాంట్రాక్టర్లు ఆడిందే ఆట.. పాడిందే పాట**

**- అభివృద్ధి పనుల్లో జాడలేని మార్గదర్శకాలు**

**- థర్డ్ పార్టీ సర్టిఫికెట్ పట్టుకొస్తే చాలు**

సత్యమేవ జయతే - రామగుండంరామగుండం : రామగుండం నగర పాలక సంస్థలో థర్డ్ పార్టీ క్వాలిటీ 'కంట్రోల్' తప్పుతోంది. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులను రాజీ పడకుండా థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ పరిశీలించి ధృవీకరించేది. కానీ, ఇప్పుడు అభివృద్ధి పనుల పరిశీలనలో గాడి తప్పుతోంది. కమిషన్లు తీసుకొని థర్డ్ పార్టీ సర్టిఫికెట్ ఇస్తోంది. దీనితో కాంట్రాక్టర్లకు బిల్లులు జారీ చేస్తున్నారు. అలాగే భారీ లెస్ టెండర్లతో పనులను దక్కించుంటున్నారు.

ఇంజనీరింగ్ విభాగం అధికారులు కార్యాలయంకే పరిమితం అవుతుండగా, కాంట్రాక్టర్లు ఆడింది ఆట.. పాడింది పాటగా మారుతోంది. కార్పొరేషన్లో 2023లో మంజూరు చేసిన రూ.100 కోట్లతో జరుగుతున్న రోడ్లు, డ్రైనేజీలు, ఇతరత్రా అభివృద్ధి పనులను ఏఈలు గానీ, వర్క్ ఇన్స్పెక్టర్లు గానీ ఒక్కరు కూడా క్షేత్ర స్థాయికి వెళ్లి అక్కడి పనుల్లో నాణ్యతను పరిశీలించడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

- గత ప్రభుత్వ హయాంలోనే రూ.100 కోట్లు మంజూరు

కాగా, రామగుండం కార్పొరేషన్లో టీయూఎఫ్ ఐడీసీ నుంచి రూ. వంద కోట్లతో జీవో నం.584 ద్వారా 17, ఆగస్టు 2023లో అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచారు. వీటిలో గోదావరిఖని లక్ష్మీనగర్, కళ్యాణ్ నగర్, మేదరిబస్తీ, ఉల్లి బజారులో రూ.10 కోట్లతో భూగర్భ డ్రైనేజీలు, మరో రూ.12 కోట్లతో సీసీ రోడ్లు, రూ.3.50 కోట్లతో వీధి లైట్ల ఏర్పాటు, రూ. 4 కోట్లతో పాత విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త స్తంభాల ఏర్పాటు పనులను సుధాకరా ఇన్ఫ్రాటెక్ సంస్థ దక్కించుకోగా, ప్రస్తుతం అవే పనులు కొనసాగుతున్నాయి. అలాగే రూ.4 కోట్లతో గోశాల వెనుకాల పండ్ల మార్కెట్, కూరగాయల మార్కెట్ అభివృద్ధి పనులను శ్రీనిత కన్స్ట్రక్షన్ కు పనులను అప్పగించారు.

రూ.6.50 కోట్లతో డ్రైనేజీ, కల్వర్టుల నిర్మాణం, మరో రూ.10 కోట్లతో పలు కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం పనులను సిద్ధార్థ కన్స్ట్రక్షన్ కు పనులను అప్పగించింది. గోదావరి వద్ద గ్రేవీ యార్డుకు రూ.2కోట్లు, వాటర్ సప్లయ్ లైన్స్ పనులకు రూ.5 కోట్లు, 1వ డివిజన్ నుంచి 25వ డివిజన్ వరకు సీసీ రోడ్లు, బీటీ రోడ్లకు రూ.10 కోట్లు, 26వ డివిజన్ నుంచి 50వ డివిజన్ వరకు అవే పనులకు మరో రూ.10 కోట్లతో పనులు అప్పగించారు. రూ.2 కోట్లతో మహిళా కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం స్థల పరిశీలనలో ఉంది.




జంక్షన్ల అభివృద్ధికి రూ.2 కోట్లు, మున్సిపల్ ఆఫీసు నుంచి పైవింక్లయిన్ జంక్షన్ వరకు మధ్యస్త నిర్మాణాలకు రూ. 6 కోట్లు కేటాయించారు. గత బీఆర్ఎస్ హయాంలోనే ఈ పనులను కాంట్రాక్టర్లకు అప్పగించారు. రూ.2.80 కోట్లతో స్లాటర్ హౌస్ పునఃనిర్మాణం, ఎఫ్ఎస్టీపీ, యానిమల్ బర్త్ కంట్రోల్ భవనం, కస్తూర్బా హాస్టల్ నుంచి 6వ డివిజన్ వరకు డ్రైనేజీ, సీసీ, కల్వర్టుల స్లాబ్ పనులను పూర్తి చేశారు. అప్పుడు శాసనసభ ఎన్నికలు రావడంతో ఆగిపోయిన అభివృద్ధి పనులను ఇప్పుడు కొనసాగుతున్నాయి.

- ఇంజనీరింగ్ విభాగం ఏం చేస్తోంది..?

కాగా, రామగుండం కార్పొరేషన్లో ఇంజనీరింగ్ విభాగం నిద్రపోతుందా? అన్న విమర్శలున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులతో పాటు 15వ ఆర్థిక సంఘం, పట్టణ ప్రగతి, ఎస్డీఎఫ్, వివిధ పరిశ్రమల సీఎస్సార్ నిధులు, సబ్ ప్లాన్ గ్రాంట్ల అభివృద్ధి పనుల్లో నాణ్యతను పరిశీలించేందుకు థర్డ్ పార్టీ క్వాలిటీ ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించారు. కార్పొరేషన్లో లో ఒక ఈఈ, ఐదుగురు డీఈలు, నలుగురు ఏఈలతోపాటు ఔట్ సోర్సింగ్లో వర్క్ ఇన్స్పెక్టర్లు పని చేస్తున్నారు.

వీరిలో వర్క్ ఇన్స్పెక్టర్లు, ఏఈలు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పనులను పరిశీలించాల్సి ఉంటుంది. కానీ థర్డ్ పార్టీ ఏజెన్సీ మీదనే భారం వేస్తున్నారు. సదరు ఏజెన్సీ మాత్రం పనులను పరిశీలించకుండానే కమిషన్లు తీసుకొని కాంట్రాక్టర్లకు సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. భూగర్భ డ్రైనేజీల నిర్మాణంలో కాంట్రాక్టర్లు తీసుకవచ్చిన పైపులను ఎక్కడ కొనుగోలు చేశారో కూడా వాకబు చేయడం లేదు. ఇక రోడ్లు, డ్రైనేజీలు, ఇతర పనుల్లో సిమెంట్ మిశ్రమంలో నాణ్యత ప్రమాణాలను అటు ఏజెన్సీ గానీ, ఇటు అధికారులు గానీ పరిశీలించడం లేదు. దీనితో అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇదే అదనుగా కాంట్రాక్టర్లు 45 శాతం భారీ లెస్ తో టెండర్లు వేసి పనులను దక్కించుకొంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో థర్డ్ పార్టీ ఫీల్డు మీదకు వెళ్లి పనులను పరిశీలించాకే బిల్లుల చెల్లింపులు జరిగేవి.

- ఇక ముందు ఒప్పందంలో షరతులు.. : జే అరుణ శ్రీ, కమిషనర్ (ఎఫ్ఏసీ)

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్పొరేషన్లో వివిధ అభివృద్ధి పనులకు అంచనా వ్యయంపై 25 శాతం కన్నా మించి లెస్ టెండర్ వేస్తే థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్ కు తోడు ఇతర ఇంజనీరింగ్ అధికారులతో పరీక్షలు నిర్వహిస్తాం. నాణ్యత నిర్ధారించుకున్న తరువాతనే కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లిస్తాం. ఈ షరతులను కాంట్రాక్ట్ అగ్రిమెంట్లో ఇక ముందు పొందుపరుస్తాం. అన్ని అభివృద్ధి పనులు నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించాం.

## మాదిగ జాతికి దండోరా జెండా కొండత అండ మందకృష్ణ మాదిగ..

**పూడూర్ మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్ చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ....**

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. పూడూరు మండలం కుత్బుల్లాపూర్ గ్రామంలో మాదిగ కుల పెద్దలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎనలేని సేవలు అందించినటువంటి ఎమ్మార్పీఎస్కే సాధ్యమని ఆయన పిలుపునిచ్చారు గౌరవనీయులు మందకృష్ణ మాది గారి మాదిగ జాతికి కొండంత అండగా మాదిగ జాతి చైతన్యం కావాలని సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాలకు అన్న న్యాయం జరిగించే విధంగా ఉంటుంటాడు స్త్రీలకు 33 ఫాస్ట్ ట్రాక్కోర్టు



అమలు చేయించిన ఘనత గౌరవనీయులు మందకృష్ణ మాదిగ గారికి ప్రతి ఒక్కరు కూడా మండల గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అలాగే పద్మశ్రీ అవార్డుగైతే మందకృష్ణ మాది గారి జన్మదిన వేడుకలు కూడా ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో శేఖర్ మాదిగ దిలీప్ మాదిగ శంకరయ్య మాదిగ కిష్టయ్య మాదిగ పైలే మాదిగ శ్రీకాంత్ మాదిగ యాదయ్య మాదిగ నవీన్ మాదిగ శివ మాదిగ విజయ్ మాదిగ హరీష్ మాదిగ పాల్గొన్నారు

**కేఎంసీ, ప్రభుత్వ దవాఖానల్లో తనిఖీలు**

**- ఎన్ఎంసీ ఆదేశాలతో సందర్శించిన ఆరోగ్యశాఖ కమిషనర్ బృందం**

**- ప్రిన్సిపల్, సూపరింటెండెంట్లతో కలిసి మౌలిక వసతులు, సౌకర్యాలపై సమీక్ష**

**- ప్రభుత్వ వైద్యశాలల సందర్శన, వివరాల సేకరణ**

**- ఓపీ ఫార్మసీ సూపర్వైజర్పై చర్యలకు ఆదేశం**



సత్యమేవ జయతే - వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : జాతీయ వైద్య మండలి ఆదేశాలతో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు శుక్రవారం కాకతీయ మెడికల్ కళాశాలతోపాటు కళాశాల పరిధిలోని ప్రభుత్వ దవాఖానను సందర్శించి తనిఖీలు చేపట్టారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సర్వే సంగీత ఆధ్వర్యంలో కేఎంసీకి చేరుకున్న బృంద సభ్యులకు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగ తం పలికారు. కళాశాల ప్రిన్సిపాల్ చాంబర్లో వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద, ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకుమార్రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ మో హన్దాస్, కళాశాల పరిధిలోని ప్రభుత్వ వైద్యశాలల సూపరింటెండెంట్లు, పలు విభాగాధిపతులతో సమీక్ష నిర్వహించారు. దవాఖానల్లో అవసరాలు, సౌకర్యాలు, వసతులు, నిధుల కేటాయింపు, మంజూరు వివరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.

అనంతరం కళాశాల ఆవరణలోని 'ప్రధానమంత్రి స్వస్థ్ సంరక్షణ యోజన' (పీఎంఎస్ఎస్వై) సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ను సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్లో ఓపీ, ఐపీ వివరాలతోపాటు నెలల వారీగా నమోదవుతున్న గర్భిణుల వివరాల్లో మార్పులు, రిఫరల్స్ వివరాలతోపాటు సాధారణ ప్రసవాల సూచికలను పరిశీలించారు. అనంతరం ఛాతి, క్షయ వ్యాధి నివారణకు చేపడుతున్న కార్యక్రమాలు, బాధితులకు అందుతున్న పౌష్టికాహారం, ప్రభుత్వ పథకాల అమలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంజీఎంహెచ్కు చేరుకున్న బృందం ఓపీ రిజిస్ట్రేషన్ విభాగాన్ని పరిశీలించారు. ఓపీ ఫార్మసీలో రికార్డుల నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సూపర్వైజర్ వేణు అందించిన సమాధానానికి అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను ఆదేశించారు.

ఎంజీఎంహెచ్లో రోగులు, వైద్యులు, వైద్య విద్యా ర్థులకు అందిస్తున్న పౌష్టికాహార వివరాలను డైటీషియన్ రవీందర్రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్కుమార్ను అడిగి తెలుసుకున్నారు. వైద్యవిద్యార్థుల డైట్కి బయోమెట్రిక్ అమలు చేయాలని, సాధ్యం కాకపో తే పాత పద్ధతిని అమలు చేయాలన్నారు. అనంతరం మాతాశిశు సంరక్షణ కేంద్రంలోని నవజాత శిశువుల వార్డును పరిశీలించారు. రికార్డు నమోదులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి సూచనలు చేశారు.

ఎంజీఎంహెచ్ నుంచి సీకేఎం ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్ చేరుకున్న తనిఖీల బృందం సభ్యులు ముందుగా ఓపీ రిజిస్ట్రేషన్, లేబర్ రూం (కాన్పుల గది), ఆపరేషన్ థియేటర్లతోపాటుగా నవజాత శిశువుల కోసం ఏర్పాటు చేసిన ఇంక్యుబేటర్ల పనితీరు, రికార్డుల నమోదు తీరును పరిశీలించారు. కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు సాంబశివరావు, అప్పయ్య, టీజీఎంఎస్ఐడీసీ ఈఈ ప్రసాద్, కేఎంసీ ఏడీ రమేశ్, ప్రసాద్, ప్రసూతి వైద్యశాల హనుమకొండ సూపరింటెండెంట్ రాజేశ్వరి, సీకేఎం వైద్యశాల సూపరింటెండెంట్ షర్మిల, టీబీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీత, ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్ భరత్కుమార్ పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ..








సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొన్యాల నందు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కొన్యాల గ్రామానికి చెందిన నాండ్ల అనురాధ వీరన్న దంపతులు మరియు కుమారులు దామోదర్ , సత్యనారాయణ ,జయంత్ , దీక్షిత్ లు కలిసి పాఠశాల లో విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్ మరియు పెన్సిల్స్ పంపిణీ చేశారు, సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో చేరుకోవాలని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు, తదితరులుపాల్గొన్నారు....

సత్యమేవ జయతే



## ఏఐటియుసి 4వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి



సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి టీఎన్జీవో భవనంలో జరుగు ఏఐటీయూసీ జిల్లా మహాసభను నిర్వహిస్తున్నామని
ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ అన్నారు, శనివారం హత్నూర మండల్ దౌల్తాబాద్ ప్రైమరీ స్కూల్ గ్రౌండ్లలో జులై 27వ తేదీ ఏఐటియుసి 4వ జిల్లా మహాసభ కరపత్రము విడుదల చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికుల శ్రమను బిజెపి పరిపాలకులు కార్పొరేట్ శక్తులు దోచుకోవడమే కాకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వం మానవజాతి మనుగడను దెబ్బ కొట్టే విధంగా పరిశ్రమల యజమానులకు అనుకూలంగా 44 చట్టాలను రద్దుచేసి 4నాలుగు కోడులను తీసుకువచ్చి దయ్యాలు వేదాలు మాట్లాడినట్టుగా పరిపాలన కొనసాగిస్తున్నాడని ఆయన విమర్శించారు, అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరూ మహాసభలో పాల్గొని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పిల్లి శ్రీకాంత్ మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లా నాయకులు మమత నిర్మల మంగలి శోభ చంద్రకళ సంతోష మమతా తదితరులు పాల్గొన్నా.రు

## రోడ్డు ప్రమాదంలో కొడుకు మృతి తల్లికి తీవ్ర గాయాలు



సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గోవిందరాజు పల్లి శివారులో జోగి పెట నర్సాపూర్ ప్రధాన రోడ్డుపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హత్నూర మండలం సికింద్ల పూర్ గ్రామానికి చెందిన కురుమ దానయ్య(40) తన తల్లి బీరమ్మతో కలిసి సిరిపుర కు వెళ్తుండగా మార్గమధ్యంలో దానయ్యకు ఫిట్స్ రావడంతో బైకు అదుపుతప్పి రోడ్ కిందకు దూసుకుపోయింది. దానయ్య అక్కడికక్కడే మృతిచెందగా, బీరమ్మకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.

### పట్లోళ్ల రఘువీర్ రెడ్డి కి మద్దతుగా రాజీనామా సమర్పణ



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. దారుర్. మార్కెట్ వైస్ చైర్మన్ కు పదవికి రాజీనామా చేశారు. పట్లోళ్ల రఘువీర్ రెడ్డికి నామినేట్ పోస్ట్ లేదా కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ ధరూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగంపల్లి అశోక్ ముదిరాజ్ తన వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తూ మార్కెట్ కమిటీ సెక్రటరీ రాజీనామా పత్రాన్ని అందజేశారు..

## హిమాచల్ ప్రదేశ్ బయలు దేరిన స్పీకర్... గడ్డం ప్రసాద్ కుమార్.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.
హిమాచల్ ప్రదేశ్ లోని ధర్మశాల లో జులై 2వ తేదీ వరకు జరిగే వార్షిక కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సి పి ఏ ఇండియా రీజియన్, జోనల్ -%××% కాన్ఫరెన్స్ లో పాల్గొనడానికి ఈరోజు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ అధికారులు బయలుదేరారు.

# జూరాలపై సర్కారు సైలెంట్! - గేట్ల రోప్‌వేలు తెగడంపై అనుమానాలెన్నో..?

**- గేట్ల రోప్‌వేలు తెగడంపై అనుమానాలెన్నో..?**

**- సీఎం సొంత జిల్లాలో ఉన్నతాధికారుల మౌనం**

**- అనేకచోట్ల లీకేజీలు.. రిపేర్లలో మాయాజాలం**

**- తెరమీదకు మళ్లీ దిగువ బ్రిడ్జి ప్రతిపాదన**

**- ఉమ్మడి జిల్లాలో ఇద్దరు మంత్రులున్నా వివరాలు తెలుసుకోని పరిస్థితి**







తుప్పుపట్టిన డ్యాం స్పిల్‌వే గేటు రోప్స్

సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : కృష్ణానదిపై గద్వాల జిల్లాలో నిర్మించిన జూరాల ప్రాజెక్టు భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల ఐరన్ రోప్ వే తెగిపోయినా ప్రభుత్వం సైలెంట్‌గా ఉన్నది. ఉ మ్మడి జిల్లాకు చెందిన మంత్రులు.. అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఈ విషయంపై నోరు మెదపడం లేదు. జూరాల ప్రాజెక్టు గేట్ల పై విమర్శలు వస్తున్న కనీసం ఏం జరిగిందో తెలుసుకునే ప్ర యత్నం కూడా చేయడం లేదు. గద్వాలకు చెందిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఎందుకో బీఆర్ఎస్ వాళ్లు జూరాలకు వచ్చిపోయారు అంట కదా అంటూ మీడియా ముందు సెటై ర్లు వేశారు. మరమ్మతుల్లో జాప్యం కారణంగా నాలుగు క్రస్టు గేట్ల ఐరన్ రోప్‌వేలు తెగిపోయినా అధికార యంత్రాంగం కూ డా మౌనం దాల్చింది. కాగా జూరాల ప్రాజెక్టుపై రాకపోకల కారణంగా కూడా ప్రాజెక్టు భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిం దని.. తాజాగా తెరమీదకు దిగువ జూరాలపై కొత్తగా వంతెన నిర్మించాలని ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారు. రాకపోకలను నిషేధించి ప్రాజెక్టు కింది భాగంలో కొత్తగా బ్రిడ్జి కట్టాలని గతంలో ప్రతిపాదించిన సాధ్యం కాకపోవడంతో దాన్ని పక్కన పెట్టేశారు. తాజాగా మళ్లీ ఈ ప్రతిపాదనను అధికారులు తెరమీదకు తీసుకురావడంతో జూరాలలో ఏదో జరుగుతుందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉండగా ప్రాజెక్టులోని 64గేట్లలో అనేక గేట్లలో లీకేజీలు ఆన కట్ట సామర్థ్యాన్ని కుంగ దీస్తున్నాయి. స్పిల్ వే నుంచి వెళ్లా ల్సిన నీళ్లు ఏకంగా గేట్ల నుంచి వెళ్తున్నా ఇటు సర్కార్ అటు అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. మరోవైపు జూరాల ప్రాజెక్టులో రోజురోజుకు పూడిక పెరిగిపోతున్నది. గతంలో పూడిక తీస్తే ప్రాజెక్టు నిలువ సామర్థ్యం పెరిగే అవ కాశం ఉందని నివేదికలు ఇచ్చినా ఉమ్మడి రాష్ట్రంలో సర్కార్ దీన్ని తొక్కి పెట్టింది. కేసీఆర్ హయాంలో అనేకసార్లు జూరాల ప్రాజెక్టు పూడిక తీయాలని ప్రయత్నించిన వరుసగా కురిసిన భారీ వర్షాలు ఆ పనులకు అడ్డంకిగా మారాయి. క్రస్ట్ గేట్ల రోప్ వేలు తెగడం.. భారీగా ప్రాజెక్టు నుంచి లీకేజీలు ఏర్ప డడం.. పేరుకుపోతున్న పూడికతో ప్రాజెక్టు భవితవ్యం ప్రశ్నా ర్థకంగా మారింది. వీటన్నింటి నుంచి దృష్టి మరల్చడానికి రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శనివారం జూరాల ప్రాజెక్టుకి వస్తున్నట్లు సమాచారం.

- మరమ్మతులు చేపట్టక.. భారీ లీకేజీలు..

1981లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో ఈ ప్రాజెక్టుకు అంకురార్పణ పడగా.. దాదాపు 15 ఏండ్ల తర్వాత 1996లో పూర్తయింది. టీడీపీ హయాంలో ప్రాజెక్టు అసంపూర్తిగా ఉన్నప్పటికీ చంద్రబాబు హడావిడిగా దీన్ని ప్రా రంభించారు. ప్రాజెక్టు పూర్తయి 30 ఏండ్లు గడుస్తున్నా మరమ్మతులు మాత్రం జరగడం లేదు. ప్రాజెక్టు ఆనకట్ట సైతం అసంపూర్తిగా మిగిలిపోయింది. ఇటు ఆత్మకూరు నుం చి అటు గద్వాలకు రహదారి నిర్మాణం చేపట్టిన అందులో కూడా నాణ్యత ప్రమాణాలు పాటించలేదు. ప్రాజెక్టు కుడి ఎడమ కాల్వలు సైతం కొంత దూరం వరకు లైనింగ్ వేశారు. మిగతా చోట్ల కాల్వల నిర్మాణం కూడా సక్రమంగా జరగక పోవడంతో పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరు అందించలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు 64 గేట్లలో దాదాపు 20 గేట్ల వరకు భారీగా లీకేజీలు ఉన్నాయి. వరద వచ్చినప్పు డు పరవాలేదు కానీ.. మామూలు టైంలో కూడా ఈ లీకేజీల వల్ల నిలువ సామర్థ్యం పూర్తిగా తగ్గిపోతున్నది. ప్రస్తుతం 22, 23, 27, 28, 33, 35, 36, 37, 40, 41, 42, 49, 56, 57, 58 గేట్‌లలో లీకేజీలు ఉన్నట్లు అధికార యంత్రాంగం ధ్రువీకరించింది. దీంతో నిరంతర లీకేజీల వల్ల ప్రాజెక్టు ఆనకట్టకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని అంటున్నారు.

- పట్టించుకోని ఉమ్మడి జిల్లా మంత్రులు

జూరాల ప్రాజెక్టు రెస్ట్ గేట్ల వ్యవహారం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. గేట్ల ఐరన్ రోప్ వేలు తెగిపడడంతో గేట్లు కొట్టుకుపోయే ప్రమాదం నెలకొన్న నేపథ్యంలో ఉమ్మడి జి ల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ఈ వ్యవహారంపై ఆరా తీయ కపోవడం విమర్శలకు తావిస్తోంది. కొల్లాపూర్‌కు చెందిన సీనియర్ మంత్రి జూపల్లి కృష్ణారావు.. గద్వాల జిల్లాకు ఇన్ చార్జిగా ఉన్నారు. ఇటీవలే మంత్రివర్గంలో స్థానం పొందిన వాకిటి శ్రీహరి నియోజకవర్గంలో ఈ ప్రాజెక్టు పరిధి ఉన్నది. ఇద్దరు మంత్రులు కూడా ఇంత జరుగుతున్నా అధికారులతో కూడా వివరాలు తీసుకోకపోవడం గమనార్హం. మరోవైపు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు.. సుప్రీం కోర్టులో కేసు కారణంగా ఆయన పార్టీ కార్య క్రమాలకు దూరంగా ఉన్నారు. అయితే ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ నేతలపైనే ఆయన సెటైర్లు వేశారు.

- తెరమీదకు కొత్త బ్రిడ్జి..

జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లా సరిహద్దుల్లో నిర్మించిన జూరాల ప్రాజెక్టుపై రెండు జిల్లాలను కలుపుతూ రహదారిని ఏర్పాటు చేశారు. ఈ రహదారిపై భారీ వాహనాలు మిన హాయించి ఆర్టీసీ బస్సులు, కార్లు, డీసీఎంలు బైకులు నిరం తరం తిరిగేలా రోడ్డు నిర్మించారు. అయితే జూరాల ప్రాజెక్టు అసంపూర్తిగా ఉన్నప్పటికీ అప్పటి టీడీపీ ప్రభుత్వం హడా విడిగా దీన్ని ప్రారంభించింది. ఆనకట్టకు ఇంకా మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ.. ప్రాజెక్టును ప్రారంభి ంచారు. ఆనకట్టపై రహదారి నిర్మాణం వాహనాల రాక పోకల వల్ల కూడా ఆనకట్ట మరింత బలహీన మవుతుందని అప్పట్లోనే ఇంజినీర్లు హెచ్చరిం చారు. ఉమ్మడి రాష్ట్రంలో సర్కార్ వీటి అన్నిం టినీ పెడచెవిన పెట్టి ప్రాజెక్టును ముందుకు తీసుకుపోయింది. అప్పటి నుంచి సరైన మరమ్మతులు చేయక పోవడంతోపాటు రహదారి నిర్మాణం వల్ల ఆనకట్ట దెబ్బ తినే ప్రమాదం ఉందని గతంలోనే దిగు వ జూరాలలో కొత్త బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దీన్ని ఉమ్మ డి రాష్ట్రంలో తిరస్కరించారు. తాజాగా గేట్ల రోప్‌వేలు తెగిపోవడం.. లీకేజీలు.. పూడికతీతలు.. ఆనకట్ట మరమ్మతులు ఇతర కారణాల వల్ల తెరమీదకు మళ్లీ ఈ కొత్త బ్రిడ్జి ప్రతిపాదనను అధికార యంత్రా ంగం తీసుకువచ్చింది. రాకపోకలను పైనుంచి నిషేధించి కింది నుంచి కొత్త బ్రిడ్జి నిర్మిస్తే ప్రాజెక్టు పటిష్టంగా ఉండే అవకాశం ఉందని నిపుణులు అంటు న్నారు. దీని సాధ్యాసాధ్యాలపై సర్కారు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉన్నది.

- సీఎం సొంత జిల్లా అయిన నో రెస్పాన్స్..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లాలో ప్రాజెక్టు భవిత వ్యంపై నీలినీడలు కమ్ముకున్నా అధికార యంత్రాంగం మాత్రం ముందుకు వెళ్లడం లేదు. మీడియాలో క్రాఫ్ట్ గేట్ల వ్యవహారంపై కథనాలు వస్తున్న ఉన్నతాధికారులు ఎక్కడా స్పందించడం లేదు. ఇదేదో మామూలు వ్యవహారం లాగా కొట్టి పడేస్తున్నారు. ప్రాజెక్టుపై ప్రభుత్వ నిర్ణయం లేనిదే మీడి యాకు ఎలాంటి వివరాలు ఇవ్వరాదని ఆదేశాలు వచ్చాయి. అంతేకాకుండా వచ్చిన కథనాలపై హడావిడి చేయకుండా ఉండాలని కూడా ఉన్నత అధికా రులు సూచించినట్లు సమాచారం. దీంతో నీటిపారుదల శాఖ అధికారులు ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వడం లేదు.

- ప్రశ్నార్థకంగా జూరాల భవితవ్యం
- ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం
- బీఆర్ఎస్ రాష్ట్ర నేత విజయ్‌కుమార్

జూరాల ప్రా జెక్టు నిర్వహణలో ప్రభుత్వం నిర్ల క్ష్యం వహించడం వల్లే భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుర్వ విజయ్‌కుమార్ ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యమిచ్చి సాగును బాగు చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. ప్రాజెక్టులను పడావు పెట్టి.. నిర్వహణ గాలికొదిలి.. ఏపీకి నీళ్లు విడుదల చేస్తున్న ఘన త ప్రస్తుత సీఎం రేవంత్‌దే అన్నారు. ఏడాదిన్నర పాలనలో కృష్ణానదిపై జరిగిన ప్రాజెక్టుల ప్రమాదాలు ప్రజాపాలన ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శమన్నారు. జూరాల ప్రాజెక్టు గేట్ల రోప్స్ తెగిపోయి, అధికారులు హెచ్చరించినా ప్రభుత్వం నిమ్మకుండి పోయిందని ఆరోపించారు. పాలమూరు బిడ్డ సీఎం ఉన్నాడనుకుం టే ఆయనే ఇక్కడి ప్రాజెక్టులపై పగబట్టాడని దుయ్యబట్టారు. డ్యాంపై భారీ వాహనాలు అనుమతించకుండా ప్రత్యామ్నాయంగా రవాణా కోసం మరో బ్రిడ్జిని నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే గేట్ల రోప్‌వే మరమ్మతులు చేయించి, ఎన్‌డీఎస్ఏ బృందం పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నారు. పీఆర్ఎల్ఐలో 10 శాతం పనులు పూర్తి చేయాలన్నారు.

- గేట్ల వ్యవహారంపై విచారణ జరిపించాలి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఏకైక సాగునీటి ప్రాజెక్టు అయినా జూరా ల ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు ప్రమాదంలో ఉన్న మాట వాస్తవమే. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో ప్రభుత్వం విచారణ జరిపిస్తే మొత్తం వ్యవహారం బయట పడుతున్నది. ప్రాజెక్టు గేట్లు ప్రమాదంలో ఉన్నాయి. యేటా మరమ్మతులు చేయాల్సిందే. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 19 నెలలు గడుస్తున్నా ఇంతవరకు మరమ్మతులపై దృష్టి సారించలేదు. దీని వల్ల ప్రాజెక్టుకే ప్రమా దం ఏర్పడుతుంది. జూరాల ప్రాజెక్టు కు వర ద వస్తున్న మక్తల్ నియోజకవర్గంలోని భీమా.. దేవరకద్ర నియోజకవర్గంలోని కోయిల్‌సాగర్ పథకాలకు నీళ్లు అందించడం లేదు.. వెంటనే ఇవ్వకుంటే ఆందోళన నిర్వహిస్తాం

% చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, మక్తల్

# యాదవులను అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి.

## జాతీయ బీసీ సంఘం కార్యదర్శి. జి బీరయ్య యాదవ్





సత్యమేవ జయతే మోమిన్ పెట్:/ యాదవులను అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలని జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు వీరయ్య యాదవ్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ గౌరవర్యాలీ.గొల్ల కురుమ యాదవులందరూ జాతీయ బీసీ సంఘం కార్యదర్శి నేటివ్ ఇండియన్ ఫోరం జాతీయ అధ్యక్షులు జి బీరయ్య యాదవ్ డిమాండ్ చేశారు. గ్రామ గ్రామాన గొల్ల కురుమ యాదవ సంఘాల సభ్యులందరూ యూనిటీగా ఉండాలన్నారు.యాదవ కులస్తులైన ముకుట్ మని యాదవ్, సంత్ సింగ్, యాదవ్ అనే ఇద్దరిని ఉత్తరప్రదేశ్ ఇటావా జిల్లాలో ని దాదాపూ ర్ గ్రామ బ్రాహ్మణులు తీవ్రంగా హింసించిన వారిని కఠినంగా శిక్షించాలని జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి, నేటివ్ ఇండియన్ ఫోరం జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం నాడు మోమిన్ పేట్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి గొల్ల కురుమ యాదవులందరు ఒగ్గు కళాకారుల చేత డోలు, వాయిద్యాలతో, నృత్యాలు, చేస్తూ అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీతో పాత బస్టాండ్ వరకు అవమాన పరిచిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీరయ్య యాదవ్ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లో యాదవులు అధిక సంఖ్యలో ఉన్నా కూడా బ్రాహ్మణ వర్గాలు యాదవుల మీద దాడులకు పాల్పడడం ధర్మం మీద దాడి చేయడం అన్నారు. బ్రాహ్మణులారా యాదవులను జాగ్రత్తగా అర్థం చేసుకొని గమనించండి యాదవులు చరిత్రహీనులు కారు చరిత్ర సృష్టిస్తారు. సనాతన హిందూ ధర్మం భ్రష్టు పట్టేందుకు బ్రాహ్మణులే కారణ మన్నారు. గొల్ల కురుమ యాదవులు, ఒగ్గు కథ వారు, భాగవత పురాణం ఆలపిస్తూ ప్రజలకు వివరించడం నేరమా అని ఆయన బ్రాహ్మణ కులాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా హిందూ సమాజం మేల్కొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి హిందూపైన ఉందన్నారు. ఇప్పటికైనా హిందూ సమాజం మేల్కొని అగ్రవర్ణ బ్రాహ్మణుల దుర్మార్గపు పనిని సామాజిక వర్గంతో పాటు ,హిందూ సమాజం తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బ్రాహ్మణుల కంటే మొదటి పూజారు లు గొల్ల కురుమ యాదవులే అన్నారు. అనంతరం ఆయన యాదవుల చేత కానుంచి మేము మా కులదేవతలైన, మల్లన్న స్వామి, బీరప్ప స్వామి ఎల్లమ్మ తల్లి, మైసమ్మ తల్లి వంటి దేవతలను పూజిస్తూ, ఇకనుంచి మేము ఎలాంటి శు భకార్యాలైన తప్ప బ్రాహ్మణులను పిలవమని ప్రతిజ్ఞ చేయించారు.మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య, మానయ్య యాదవులు మాట్లాడుతూ ఇప్పటికైనా గొల్ల కురుమ యాదవులు చైతన్యవంతులై ఇలాంటి అనాగరిక చర్యలు ఎవరు చేసిన సహించే ప్రసక్తి లేదన్నారు. ఇలాంటి సంఘటనకు బాధ్యులైన వారిని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్, కఠినంగా శిక్షించాలని వారు అన్నారు. ఇప్పటికైనా మండల పరిధిలోని గొల్ల కురుమ యాదవ సంఘం సభ్యులందరూ కలిసికట్టుగా ఉండి వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో వార్డు సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి కౌన్సిలర్లు ఎమ్మెల్యేలు ఎంపీలుగా నిలబడే విధంగా ప్రయత్నాలు చేయాలని అన్నారు. మనం రాజకీయంగా ఎదుగుతేనే అందరిలో మనం ఉంటామని లేకపోతే మనమందరం నష్టపోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు యాదగిరి యాదవ్, బీసీ నాయకులు సాయిలు యాదవ్, మాజీ సర్పంచులు రాజశేఖర్.మాజీ ఎంపిటిసి చంద్రయ్య. పెద్ద గొల్ల మల్లయ్య,అంజయ్య, ఆంజనేయులు, కంది శీను, మల్లయ్య ఎంకేపల్లి, రాజయ్య,మానయ్య స అంజయ్య, బిచ్చయ్య, శ్రీనివాస్, ప్రదీప్ యాదవ్,నాగన్న మల్లేష్ యాదవ్, అంజి, పాపయ్య,ఆయా గ్రామాల గొల్ల కురుమ యాదవ సంఘం అధ్యక్షులు, ఆయా గ్రామాల గొల్ల కురుమ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్ధులకు భారతదేశ భౌగోళిక స్వరూపాలను నేర్పించాలి. ఉపాధ్యాయులు అరుణ్ కుమార్,

సత్యమేవ జయతే మోమిన్ పెట్ / విద్యార్ధులకు భారతదేశ భౌగోళిక స్వరూపాలను ప్రాజెక్టు రూపంలో నేర్పించాలని ఉపాధ్యాయులు నరేష్ కుమార్, సురేష్ అన్నారు. శనివారం మోమిన్ పెట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే భౌగోళిక స్వరూపాలను ప్రాజెక్టు ద్వారా బోధించడానికి విద్యార్థులు భారతదేశం యొక్క వివిధ భౌగోళిక ప్రాంతాలను ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిమాలయాలు నదులు , మైదానాలు పీఠభూములు తీరప్రాంతాలు ఎడారులు, గుర్తించి వాటిని తెలుసుకునేలా చేయాలని అన్నారు. ప్రాజెక్టులో భాగంగా వారు చిత్రపటాలు నమూనాలు ఇతర వనరులను ఉపయోగించి తమ ప్రాజెక్టును పూర్తి చేయవచ్చు అని పేర్కొన్నారు. భారతదేశ భౌగోళిక స్వరూపాలను ప్రాజెక్టు ద్వారా బోధించడానికి కొన్ని సూచనలు, సలహాలు చేశారు. భారతదేశం యొక్క భౌగోళిక స్వరూపాలను ముందుగా భారతదేశంలోని భౌగోళిక ప్రాంతాలను గుర్తించి ఉదాహరణకు గంగా సింధు దక్కన్ పీఠభూమి, మైదానం తీర ప్రాంతాలు తారు ఎడారి అండమాన్, నికోబార్ దీవులు, లక్షదీపులు ప్రతి ప్రాంతం యొక్క ప్రతి లక్షణాలను ప్రత్యేక లక్షణాలను వివరించారు. ప్రాజెక్టు పనులు విద్యార్థులను బృందాలుగా విభజించి ప్రతి బృందానికి ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతాన్ని కేటాయించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఆ ప్రాంతం గురించి సమాచారాన్ని సేకరించి సమాచారాన్ని సేకరించడానికి వారు పాఠ్యపుస్తకాలు, ఇంటర్నెట్, పటాలు, ఇతర వనరులను ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు. సేకరించిన సమాచారంతో విద్యార్థులు ఒక నివేదికను తయారు చేయాలి. ఆ నివేదికలో భౌగోళిక ప్రాంతం యొక్క స్థానం లక్షణాలు వాతావరణం వృక్షజాలం, జంతుజాలం, ప్రజలు మరియు వారి జీవన విధానం గురించి వివరించారు. నమూనాలు మరియు ఇతర వనరులు విద్యార్థులు తమ ప్రాజెక్టులో భాగంగా నమూనాలు తయారు చేయొచ్చు అన్నారు. ఉదాహరణకు హిమాలయ నమూనా నది




వ్యవస్థ యొక్క నమూనా మొదలైనవి అలాగే వారు తమ ప్రాజెక్టును మరింత ఆకర్షణీయంగా చేయడానికి చిత్రాలు చార్టులు పటాలు మొదలైన ఉపయోగించవచ్చు సమర్పణ విద్యార్థులు తమ ప్రాజెక్ట నిర్వేదికను ఇతర నమూనాలను తరగతి గదిలో సమర్పించాలి. వారు తమ ప్రాజెక్టు గురించి వివరించాలి ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి. మూలాంకనం విద్యార్థుల ప్రాజెక్టులను మూల్యాంకనం చేయాలన్నారు. మూల్యాంకనం ద్వారా విద్యార్థులు నేర్చుకున్న వాటిని అంచనా వేయొచ్చని పేర్కొన్నారు. ప్రాజెక్టు ద్వారా బోధన యొక్క ప్రయోజనాలు విద్యార్థులు సరుకుగా నేర్చుకొని వారి జ్ఞానం మరింత లోతుగా ఉంటుందన్నారు. వారు సమాచారాన్ని సేకరించడానికి విశ్లేషించడానికి నైపుణ్యాలను అభివృద్ధి చేస్తారు. బృందా కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా సహకార నైపుణ్యాలను నేర్చుకుంటారు. వారు తమ జ్ఞానాన్ని తమ జీవితానికి అన్వయించుకోవడం ఈ విధంగా ప్రాజెక్టు పద్ధతి ద్వారా విద్యార్థులు భారత దేశ భౌగోళిక స్వరూపాలను బాగా అర్థం చేసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేశం దశ, దిశ మార్చిన నేత, తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నర్సింహా రావు..



సత్యమేవ జయతే – హనుమకొండ హనుమకొండ : దేశం దశ, దిశ మార్చిన నేత పీవీ నరసింహారావు అని శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శనివారం పీవీ నరసింహారావు 104వ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పీవీ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే నొడితల సతీష్ కుమార్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హనుమకొండ బస్టాండ్ జేఎన్ఎస్ స్టేడియంలోని విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మధుసూదనా చారి మాట్లాడుతూ తెలంగాణ మారుమూల పల్లె నుంచి వచ్చిన పీవీ దేశ ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. బహుభాషా కోవిదుడని తెలిపారు. ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన ఆర్థికవేత్త పీవీ అని వివరించారు. కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులను అలంకరించి పార్టీకి వన్నె తెచ్చిన గొప్ప నాయకుడైన పీవీని కాంగ్రెస్ విస్మరించడం శోచనీయం అన్నారు. దేశాన్ని ఆర్థికంగా శక్తివంతంగా ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చిదిద్దిన గొప్ప నాయకుడు పీవీ నరసింహారావు అని మాజీ శాసనసభ్యులు నొడితల సతీష్ కుమార్ అన్నారు. బంగారాన్ని తాకట్టు పెట్టే స్థితి నుంచి భారత దేశాన్ని మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థ అయ్యేలా, ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా చేసిన నాయకుడు పీవీ అని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పీవీ శత జయంతి ఉత్సవాలన అధికారికంగా నిర్వహించి వారికి సముచిత గౌరవం ఇచ్చిందని అన్నారు.

తెలంగాణ, తెలుగు బిడ్డగా పీవీ మనందరికీ గర్వకారణమని తెలిపారు. వంగరలో నిర్మిస్తున్న పీవీ స్మారకాన్ని త్వరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. పీవీ జయంతి వేడుకలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయకపోవడం బాధాకరమని అన్నారు. దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ముద్దు బిడ్డ పీవీ అని, ఆయనకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ సముచిత గౌరవం కల్పించారని అన్నారు. పీవీ శతజయంతిని సైతం అధికారికంగా ఘనంగా నిర్వహించారని గుర్తు చేశారు.

భారత దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న సైతం పొందారని, దేశ ప్రధానిగా సేవ చేశారని, ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చిన గొప్ప ఆర్థికవేత్తని కొనియాడారు. గొప్ప పాలన దక్షుడు పీవీ నరసింహారావు అన్నారు. తెలంగాణ బిడ్డ, తెలుగువాడు దేశ ప్రధానిగా సేవలు అందించడం తెలుగు వారందరికీ, తెలంగాణ ప్రజలందరికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముద్దసాని సహోదర్ రెడ్డి, కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, నాయకులు జనార్దన్ గౌడ్, నాయీముద్దీన్, సల్వాజి రవీందర్ రావు, పున్నం చందర్, దశరథం, విజయ్ కుమార్, కిరణ్, రాకేష్ యాదవ్, శ్యాం కుమార్, సౌరం రఘు, సదాంత్, జే కే, వీరాస్వామి, స్నేహిత్, ఇమ్మడి రాజు, శ్రవణ్, నరేంద్ర, అనిల్, సృజన్, బచ్చు అనిల్ కుమార్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్ పెంపేది?.. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినా అమలుకాని హామీ

సత్యమేవ జయతే – షాబాద్‌షాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా తప్పించుకునే ధోరణి ప్రదర్శిస్తున్నదనే అరోపణలు వెల్లవెత్తుతున్నాయి. అధికారంలోకి వస్తే వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్ రెట్టింపు చేసి రూ. 4,016, దివ్యాంగులకు రూ.6,016 చొప్పున ప్రతి ఇంట్లో అర్హులైన ఇద్దరికీ అందజేస్తామని ప్రకటించి, ఇప్పుడు విస్మరించడంపై ఆయా వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. రంగారెడ్డిజిల్లా వ్యాప్తంగా మొత్తం 1.95.482 మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు. ఎన్నికల ముందు వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు చేయూత పథకం కింద పెన్షన్ రెండింతల పెంచుతామంటూ మెనిఫెస్టో ద్వారా ప్రకటించడంతో ఆశపడి మద్దతిస్తే, ఏడాదిన్నర గడుస్తున్నా ఇప్పటివరకు స్పందన లేదని వాపోతున్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాలన విధానాన్ని చూస్తుంటే గత కేసీఆర్ ప్రభుత్వమే తమకు ఎంతగానో ఆదుకుందనే అభిప్రాయాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఆయా గ్రామాల్లో ప్రతి నెల పింఛన్‌లు తీసుకునేందుకు లబ్ధిదారులు రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారు.

– రంగారెడ్డిజిల్లా 1.95.482 మంది లబ్ధిదారులు..

రంగారెడ్డిజిల్లా వ్యాప్తంగా చేవెళ్ల, షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, ఆమనగల్లు, మహేశ్వరం, రాజేంద్రనగర్ నియోజకవర్గాల పరిధిలోని 21 మండలాల్లో మొత్తం 1.95.482 మంది లబ్ధిదారులు వివిధ రకాల పెన్షన్లు పొందుతున్నారు. వీరిలో 76,254 మంది వృద్ధులు, 82,306 మంది వితంతువులు, 26,660 మంది దివ్యాంగులు, చేనేత కార్మికులు 804 మంది, గీత కార్మికులు 2,303 మంది, బీడీ కార్మికులు 14 మంది, ఒంటరి మహిళలు 6,401 మంది, ఫైలేరియా 57 మంది, డయాలసిస్ పెషెంట్లు 683 మంది లబ్ధిదారులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్ మాత్రమే అందుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే కొత్త పెన్షన్‌ల కోసం దరఖాస్తులు స్వీకరించింది. జిల్లాలో వేలాది మంది దరఖాస్తు చేసుకున్న ఇప్పటివరకు కొత్త పెన్షన్ల జాడ



కనిపించడం లేదు. ఏళ్ల తరబడి కొత్త పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్నామని అర్హులైన ప్రజలు వాపోతున్నారు.

– కేసీఆర్ ఇచ్చిన పింఛనే కొనసాగింపు..

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో పేదల కోసం ప్రవేశపెట్టిన ఆసరా పింఛన్‌ల పథకం దేశానికే ఆదర్శంగా నిలిచింది. అన్ని వర్గాలకు ప్రభుత్వ ఫలాలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టడంతో, పదేళ్ల కాలం పాటు ఎలాంటి సమస్యలు లేకుండా పేదలంతా తమ కుటుంబాలను నెట్టుకొచ్చారు. గతంలో 65 ఏళ్లున్న వారికి మాత్రమే మంజూరయ్యే వృద్ధాప్య పెన్షన్ 57 ఏండ్లకు కుదించి, అమలు చేసింది. వృద్ధులు, ఒంటరి మహిళలు, అసహాయులకు నెలకు రూ.2,016, దివ్యాంగులకు రూ.4,016 అందించింది. అయితే గత ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ రెట్టింపు చేసి రూ. వృద్ధులకు రూ.4,016, దివ్యాంగులకు రూ.6,016 చొప్పున ప్రతి ఇంట్లో అర్హులైన ఇద్దరికీ అందజేస్తామంటూ ఎన్నికల ముందు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చాక చేతులెత్తేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంపిణీ చేసిన పింఛన్‌నే ప్రస్తుతం కొనసాగిస్తూ వస్తుంది. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్‌లు రెట్టింపు చేసి వెంటనే అందించాలని, కొత్త పింఛన్‌లు మంజూరు చేయాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

– ఇంకెప్పుడు పెంచుతారని ఎదురుచూస్తున్నాం

కాంగ్రెస్ సర్కార్ ఓట్ల ముందు పింఛన్ డబ్బులు పెంచుతామని మాట ఇచ్చి, ఇప్పుడు దాని గురించి ఏమి చెబుతలేదని బేగరి మల్లయ్య అనే వృద్ధుడు అన్నారు. ఇంతకు ముందు కేసీఆర్ సార్ రూ.200 ఉన్న పింఛన్ పైసలు రూ.2,016కి పెంచి మమ్మల్ని ఆదుకున్నాడు. కాంగ్రెస్ సర్కార్ వస్తే రూ.4,016 ఇస్తామని మాట చెప్పింద్రు. ఇప్పటికి ఇయ్యకపోవడం మంచి పద్ధతి కాదు. ఎప్పుడు పెంచుతారోనని ఎదురుచూస్తున్నాము. సర్కార్ వెంటనే పింఛన్ల పైసలు పెంచి అందించాలని చెప్పారు.

– కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబట్టుకోవాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వృద్ధులకు రూ.4,016, దివ్యాంగులకు రూ.6,016 ఇస్తామని మాట ఇచ్చి, ప్రస్తుతం దాని గురించి పట్టించుకోవడం లేదని చేవెళ్లకు చెందిన దివ్యాంగుడు పొట్ట మల్లేశ్ అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినా పింఛన్‌ల పెంపు ఊసేలేదు. పింఛన్ డబ్బులు పెంచుతారని ఎంతోమంది లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చేయూత పథకం ద్వారా లబ్దిదారులకు ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లు రెట్టింపు చేసి అందజేసి మాట నిలబెట్టుకోవాలన్నారు.

– కాంగ్రెస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు

ఆరు గ్యారంటీల పేరులో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత సూద యాదయ్య చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ఇచ్చిన పింఛన్‌లు రెండింతలు చేసి ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పటివరకు పింఛన్‌ల గురించి మాట్లడకపోవడం దారుణంగా ఉంది. గ్రామాల్లో కొత్త పింఛన్‌ల కోసం లబ్ధిదారులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే పింఛన్‌లు రెండింతలు చేసి, కొత్త పింఛన్‌లు అందించకుంటే రానున్న రోజుల్లో ప్రజలే కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని వెల్లడించారు.

## శ్రీ చైతన్య స్కూల్ లో అక్రమ బుక్స్ అమ్మకాలు, 8వ, 9వ క్లాస్లకు పర్మిషన్ లేకుండా నడిపిస్తున్నారు. %-% ఆందోళన చేసిన ఎబివిపి నాయకులు..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. పరిగి లో

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పరిగి నగర శాఖ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య స్కూల్ లో అక్రమంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న విషయం తెలుసుకున్న ఏబీవీపీ నాయకులు

ఈ సందర్భంగా ఎబివిపి నాయకులు సాయి గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో ఎలాంటి బుక్స్ మెటీరియల్స్ అమ్మకూడదు కానీ శ్రీ చైతన్యలు స్కూల్ లో ఈ స్కూల్ వారు తల్లిదండ్రులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, ఇష్టానుసారంగా తమ స్కూల్ పేరుతో తయారు చేసిన కిట్ బుక్స్‌ను అధిక ధరలకు కొనాలని బలవంతం చేస్తున్నారు ఇది విద్యా హక్కులను మరియు తల్లిదండ్రుల ఆర్థిక స్వేచ్ఛను పూర్తిగా భంగపరుస్తోంది

కార్పొరేట్ స్కూల్‌లతో కుమ్మక్కై, మౌనంగా వ్యవహరిస్తూ విద్యార్థుల హక్కులను కాలరాస్తూన్న ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యాధికారులతో తనకి చేసి ఇలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

అనుమతులు లేకుండా అమ్మకాలు చేపడితే ఊరుకునే ప్రసక్తి లేదు అని ప్రైవేట్ పాఠశాలలకు, 8వ మరియు 9వ తరగతులు అనుమంతులు లేకుండా నడిపిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ ని సీజ్ చేయాలని డి ఈ ఓ ఎం ఈ ఓ లకి ఏబీవీపీ నాయకులు హెచ్చరించారు..

ఈ కార్యక్రమంలో ఎబివిపి నగర కార్యదర్శి గణేష్ నాయక్, నవీన్,శ్రీధర్, కార్తీక్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీంకు 88 మంది ఎంపిక....



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో షెడ్యూల్ కులాలు గిరిజన అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద దరఖాస్తు చేస్తున్న విద్యార్థులకు డ్రా నిర్వహించినట్లు నిర్వహించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ ఎం సుధీర్ తెలిపారు శనివారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఒకటి మూడు ఐదు ఎనిమిదో తరగతి విద్యార్థులకు స్కీం కింద డ్రా పద్ధతిలో ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి ప్రయోజకులుగా కావాలని ఆయన అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎస్సీ విభాగం అధికారి కమలాకర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు..

## దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన ఆర్థిక వేత్త పీవీ..



సత్యమేవ జయతే – హనుమకొండ

హనుమకొండ : భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన ఆర్థికవేత్త పీవీ నరసింహారావు అని టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి పేర్కొన్నారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు 104వ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ విద్యుత్ భవన్‌లో శనివారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎండీ డైరెక్టర్లు, ఉద్యోగులతో కలిసి పీవీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర, దేశ పురోగభివృద్ధికి ఆయన అందించిన సేవలు ప్రతీ ఒక్కరూ ఆచరించాలని కోరారు. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకున్న వ్యక్తి అని కొనియాడారు. సరళీకృత ఆర్థిక విధానాల అమలు ఫలితంగా దేశంలో అందరికి అవకాశాలు పెరిగాయన్నారు. తెలంగాణ ముద్దు బిడ్డ అపరచాణక్యుడుగా పేరు గడించిన పీవీ ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించారన్నారు.

రాష్ట్ర, కేంద్ర మంత్రి పదవులతో పాటుగా ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రిగా పదవులకే వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి అని అన్నారు. సాహిత్య కృషికి ఆయన ఎన్నో పురస్కారాలను అందుకున్నారన్నారు. హంగూ ఆర్భాటాలు లేకుండా ఒదిగి ఉండే లక్షణం ఆయనదని సీఎండి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వీ మోహన్ రావు, టీ మధుసూధన్, సీ ప్రభాకర్, సీఈలు టీ సదర్ లాల్, బీ అశోక్ కుమార్, కే తిరుమల్ రావు, రాజు హన్, రవీంద్రనాధ్, అశోక్, వెంకట రమణ, ఆర్ చరణ్ దాస్, మాధవ్ రావు, జాయింట్ సెక్రటరి కే రమేష్, ఇంజనీర్స్ అకౌంట్స్ పీ అండ్ జీ ఆర్టిజన్స్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## అక్రమ వడ్డీ వ్యాపారస్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ శరత్ చంద్ర పవార్



సత్యమేవ జయతే సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : జిల్లాలో రైతులను, అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని కొందరు మోసగాళ్లు షేర్ మార్కెట్లు, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు అంటూ అధిక వడ్డీ ఇస్తామని ఆశ చూపి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో ఎవరైనా అధిక వడ్డీ ఇస్తామని మభ్యపెట్టి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బంధువులు, చుట్టు పక్కన వాళ్లను ఎంచుకుని మన మధ్యలో ఉంటూ ఎక్కడికి వెళ్లడు మనవాడిలా నమ్మిస్తూ వ్యాపారాలు చేస్తున్నారని తెలిపారు.అలాగే ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుంటూ అధిక వడ్డీలను వసూలు చేసే వారిపై కూడా చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారం నిర్వహించడం చట్టరీత్యా నేరం అన్నారు. వడ్డీకి డబ్బులు ఇచ్చి దానికి బదులుగా భూమిని తమ పేరుపై సేల్ డీడ్‌ను చేసుకోవడం చట్టరీత్యా నేరమన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో సైబర్ నేరాల పట్ల అనేక అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎవరైనా అధిక వడ్డీలు వసూలు చేసినా, అధిక వడ్డీలు ఇస్తామని మభ్యపెట్టి డబ్బులు వసూలు చేసినా, అలాంటి వారి సమాచారం సంబంధిత పోలీస్ స్టేషన్‌కు అందించాలని పేర్కొన్నారు.

## వార్డుల్లో కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటన.. మద్యం దుకాణాలకు జరిమానా విధించాలని ఆదేశం



సత్యమేవ జయతే – నర్సాపూర్ నర్సాపూర్ : మద్యం దుకాణాల ముందు చెత్తను విచ్చలవిడిగా వేయడంతో ఆగ్రహించిన కలెక్టర్ మద్యం దుకాణదారులకు రూ.5000 చొప్పున జరిమానా విధించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శనివారం నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. పారిశుధ్యం, ప్రజారోగ్యం, మున్సిపాలిటీ అభివృద్ధి ప్రధాన ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు.

శనివారం ఉదయం 6 గంటలకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నర్సాపూర్ మున్సిపాలిటీలో వివిధ వార్డులలో సంబంధిత మున్సిపల్ సిబ్బందితో కలిసి విస్తృతంగా పర్యటించారు. వార్డులలో సమస్యలు, ప్రజారోగ్య పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ ఈ అంశాలను పరిగణలోకి తీసుకొని వార్డుల్లో పర్యటిస్తూ శానిటేషన్ సిబ్బందికి, మున్సిపల్ అధికారులకు, పట్టణ ప్రజలకు పలు సూచనలు, సలహాలు అందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతలో మున్సిపల్ సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలని, ఎక్కడబడితే అక్కడ చెత్త వేయకుండా ఇంటింటికి చెత్త బండి వచ్చినప్పుడు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి అందించాలని, వివిధ షాపుల యజమానులు, మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న స్థలాల్లో చెత్త వేయరాదని తప్పనిసరిగా మున్సిపల్ సిబ్బందికే అందించాలన్నారు.

ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా నర్సాపూర్ మున్సిపాలిటీ తీర్చిదిద్దే విధంగా ప్రజలు, అధికారులు భాగస్వాములై ప్లాస్టిక్ నిర్మూలించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ అనేది వైన్ షాపులు నుండే ప్రారంభం కావాలన్నారు వార్డులలో ఉన్న సమస్యలను చేపట్టవలసిన కార్యచరణ పై ప్రతిపాదన సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తద్వారా నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ముందుకు పోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్ధరించారని అన్నపూర్ణ క్యాంటీన్లకు ఇందిరమ్మ పేరు: మాజీ మంత్రి తలసాని




సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పు ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం ఎదుట బీఆర్‌ఎస్ కార్పొరేటర్లతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పేద ప్రజలు, నిరుద్యోగుల ఆకలి తీర్చాలనే మంచి ఉద్దేశంతో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాణ్యమైన భోజనం రూ.5 అందించే విధంగా అన్నపూర్ణ క్యాంటీన్లను ప్రారంభించినట్లు వివరించారు.హైదరాబాద్ నగర వ్యాప్తంగా 150 వరకు ఉన్న క్యాంటీన్ల సంఖ్యను పెంచక పోగా ఉన్న పేర్లను మార్చాలని ప్రయత్నించడం బాధాకరం అన్నారు. ఎంతో మంది ఆకలి తీర్చే అన్నపూర్ణ తల్లి పేరును క్యాంటీన్‌కు నామకరణం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పేరు పెట్టాలని చూస్తుందని, ఏం ఉద్ధరించారని ఆ పేరు పెడతారని ప్రశ్నించారు. 150 క్యాంటీన్లలో ఇప్పటి వరకు 20 మూతపడితే పట్టించుకోలేదని విమర్శించారు. మీరు కొత్త కార్యక్రమాలు చేపట్టి మీకు నచ్చిన పేరు పెట్టుకుంటే తమకు అభ్యంతరం లేదన్నారు. ఎన్నికల సమయంలో 6 గ్యారెంటీలు అన్నారు. అనేక హామీలు ఇచ్చారని, వాటిని అమలు చేయకుండా పేర్లు మారుస్తామని అనడం ఎంత వరకు సమంజసం అన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆరోగ్య శ్రీని కేసీఆర్ ప్రభుత్వం కొనసాగించలేదా అని ప్రశ్నించారు. లక్షలాది మంది ఆకలి తీరుస్తున్న అన్నపూర్ణ క్యాంటీన్లకు మీ పార్టీ నాయకుల పేర్లు పెడతామంటే అంగీకరించేది లేదని స్పష్టం చేశారు.వెంటనే జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి చర్చ జరపాలని, అన్ని పార్టీల సభ్యుల అభిప్రాయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పొదుపు సంఘం భవనంలో అంగన్‌వాడీ కేంద్రం.. తాళం వేసిన మహిళలు



సత్యమేవ జయతే – రంగారెడ్డి రంగారెడ్డి : పౌష్టికాహార పంపిణీతో పాటు చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యనందిస్తూ, పలు ప్రభుత్వ పథకాల అమలులో కీలకంగా మారిన అంగన్‌వాడీ సెంటర్‌కి తాళం వేయడంతో టీచర్‌తో పాటు చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ఎండలో నిల్చున్న సంఘటన తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కొహెడలో చోటు చేసుకుంది. సుమారు 30 మంది చిన్నారులు, 40 మంది గర్భిణీలు, బాలింతలు ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌కు పొదుపు సంఘం మహిళలు తాళం వేయడంతో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధి కొహెడ అంగన్‌వాడీ సెంటర్-4ను గత కొన్నేండ్లుగా పొదుపు సంఘం భవనంలో కొనసాగిస్తున్నారు. అయితే ఈ నెల 27న పొదుపు సంఘంకు చెందిన మహిళలు అంగన్వాడి సెంటర్‌కు తాళం వేశారు.

అంగన్వాడి సెంటర్‌ను ఖాళీ చేయాలని అంగన్‌వాడీ టీచర్‌పై ఒత్తిడి తీసుకోని వచ్చి అంగన్‌వాడీ కేంద్రానికి తాళం వేశారు. దీంతో టీచర్ సుజాత సాయంత్రం వరకు అక్కడే వేచి ఉన్నప్పటికీ తాళాలు ఇవ్వకపోవడంతో చేసేది ఏమిలేక ఆమె అక్కడి నుంచి వెనుదిరిగారు. తిరిగి శనివారం ఉదయం చిన్నారులు, గర్భిణీలు, బాలింతలతో కలిసి అంగన్‌వాడీ సెంటర్ వద్దకు చేరుకొని తాళం తీయాలని కోరిన పొదుపు సంఘం మహిళలు తాళం తీయకపోవడంతో చేసేది ఏమి లేక కొహెడలోని ప్రాథమిక పాఠశాల భవనంలో చిన్నారులను, గర్భిణీలు, బాలింతలను కూర్చోపెట్టి పాఠశాలకు చెందిన ఆహారమే వారికి అందించారు. అంగన్‌వాడీ సెంటర్‌లోనే ఆహార పదార్థాలు ఉండిపోవడంతో చిన్నారులకు ఆహారం అందించ లేక ప్రభుత్వ పాఠశాల నుంచి ఆహారం తీసుకున్నట్లు టీచర్ సుజాత తెలిపారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి సైతం తీసుకోని వెళ్లినట్లు చెప్పారు.

– ప్రాథమిక పాఠశాల భవనంలోకి అంగన్‌వాడీ..

అంగన్‌వాడీ సెంటర్‌ను ఖాళీ చేయాలని పొదుపు సంఘం మహిళలు తాళం వేసిన విషయం తమ దృష్టికి వచ్చిందని తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి అన్నారు. అయితే పొదుపు సంఘం భవనంలో అంగన్‌వాడీ నిధులతో టాయిలెట్ నిర్మాణం చేపడుతుండడంతో పొదుపు సంఘం మహిళలు వ్యతిరేకించి అంగన్‌వాడీ సెంటర్‌కు తాళం వేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రాథమిక పాఠశాల భవనంలో ఒక గది అందుబాటులో ఉందని, దానికి మున్సిపాలిటి నుంచి పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేస్తామన్నారు. అందులోకి తరలించే వరకు పొదుపు సంఘం భవనంలో అంగన్‌వాడీ సెంటర్ కొనసాగుతుందని వెల్లడించారు.


# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ హైమావతి



సత్యమేవ జయతే – సిద్దిపేట సిద్దిపేట : గ్రామ పంచాయతీల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కే హైమావతి అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ అధికారులతో వనమహోత్సవం కార్యచరణ, ఎన్ఆర్ ఈజీఎస్ పనుల వేగవంతం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాలకు ఇచ్చిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. ఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా గుర్తించిన వివిధ ప్రాంతాల్లో ఫిట్టింగ్, ప్లాంటింగ్ చేయాలన్నారు. ప్లాంటింగ్ చేయగానే టీజీఎఫ్ఎంఎస్ సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. సంరక్షణ బాధ్యతలు తీసుకున్న ఏజెన్సీలు సకాలంలో ఫర్టిలైజర్, నీటిని అందిస్తే మొక్కలు ఏపుగా పెరిగే ఆస్కారం ఉందన్నారు.పెట్టిన ప్రతి మొక్క బతకాలని, అధికారులు తరచూ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వేప, రావి, మర్రి, చింత, నేరేడులాంటి మొక్కలు ఎక్కువ శాతం నాటాలన్నారు. ప్రతి మండలంలో వీఐపీ ప్లాంటేషన్ కోసం ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో ఆయా మండల ప్రజాప్రతినిధుల సమక్షంలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఉద్యానవన శాఖలో 1335 ఎకరాల టార్గెట్‌కి ఇప్పటి వరకు 428 రైతులు 748 ఎకరాల్లో పలు రకాల తోటల పెంపకానికి గుర్తించినట్లు తెలిపారు. మిగతా లక్ష్యాన్ని సైతం ఆగస్టులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈత, మునగ తోటకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని మామిడి, జామ, సీతాఫలం, నారింజ, కొబ్బరి తోటలు పెట్టాలని ఇదివరకు తోటల పెంపక రైతులతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి రైతులను ప్రోత్సహించాలని చెప్పారు.

ఈజీఎస్‌లో కూలీల శాతం పెంచాలని, సీసీరోడ్ల నిర్మాణం, డ్రైనేజీలు, అంగన్‌వాడీ భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలను ఇంజినీరింగ్ అధికారులు తరచూ పర్యవేక్షించాలని.. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తయ పనులకు ఎస్టిమేట్ జనరేట్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీశాఖలో ముఖ్యంగా పన్ను వసూలు, మిషన్ భగీరథ తాగునీటిపై దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. పన్నుల వసూలు వేగవంతం చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంకులు సకాలంలో తప్పనిసరిగా శుభ్రం చేసి నీటి శాంపిల్స్‌ను ఎప్పటికప్పుడు ల్యాబ్స్‌కు పంపించాలన్నారు. తద్వారా సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చన్నారు. శానిటేషన్ చేపట్టాలని సూచించారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ-2025 వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో జడ్పీ సీఈవో రమేశ్, డీఆర్డీవో జయదేవ్ ఆర్య, డీపీవో దేవకీదేవి, పంచాయతీ రాజ్ ఈఈలు శ్రీనివాస్ రెడ్డి, చిరంజీవులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలను కట్టడి చేయాలి : విక్రమ్ బత్తుల



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలను కట్టడి చేయాలని అంబేద్కర్ సేన, తెలంగాణ రాష్ట్ర కో-కన్వీనర్ మరియు సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్, విక్రమ్ బత్తుల గారు డిమాండ్ చేశారు. నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని ఫీజుల పేరుతో జలగల్లా పట్టిపీడిస్తున్నారని ఆరోపించారు. దీనిని నియంత్రించాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. భాగంగా తాము సందర్శించిన వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కూడా లేవని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు.

ప్రభుత్వం ఏర్పడి దాదాపు 18 నెలలు గడుస్తున్నా నేటికీ విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడమే దీనికి నిదర్శనం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత వల్ల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫాంల పేరుతో అందిన కాడికి దండుకుంటున్నాయని వాపోయారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పేరుకుపోవడంతో యాజమాన్యాలు కళాశాలలను నడపలేని స్థితికి దిగజారాయని గుర్తు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థలు నడుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యాశాఖకు మంత్రిని నియమించడంతోపాటు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల ఫీజుల దోపిడీని నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మిగిలిన విద్యార్థి సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## రాంకీ సిబ్బంది నిర్లక్ష్యం.. నారాయణగూడలో వృద్ధురాలు బలి

సత్యమేవ జయతే – హిమాయత్ నగర్ హిమాయత్ నగర్ : జీహెచ్‌ఎంసీ, రాంకీ సంస్థ సిబ్బంది నిర్లక్ష్యంతో ఓ వృద్ధురాలు మృతిచెందింది. బాగ్ లింగంపల్లికి చెందిన రేఖ(60) అనే వృద్ధురాలు ఒంటరిగా ఉంటూ జీవనం సాగిస్తున్నది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఉండగా 15 ఏండ్ల క్రితమే భర్త మృతి చెందాడు. శుక్రవారం సాయంత్రం ఇంట్లో నుంచి బయటకు వచ్చిన రేఖ.. నారాయణగూడ గాంధీకుటీర్ బస్తీ సమీపంలోని జీహెచ్‌ఎంసీ చెత్తకుండి పాయింట్ వద్ద కవర్లు కప్పుకుని నిద్రించింది. అయితే శనివారం తెల్లవారుజామున చెత్త క్లియర్ చేసేందుకు రాంకీ సంస్థకు చెందిన సిబ్బంది చెత్త టిప్పర్, జేసీబీతో అక్కడికి వచ్చారు.

వృద్ధురాలు రేఖను గమనించకుండా చెత్తను తొలగించే క్రమంలో జేసీబీ ఆమె తలకు బలంగా తాకడంతో అక్కడిక్కడే మృతి చెందింది. ఈ విషయాన్ని రాంకీ సంస్థ సిబ్బంది పోలీసులకు చెప్పకుండా అక్కడి నుంచి పారిపోయారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు 108 సిబ్బందికి సమాచారం అందించారు.అక్కడికి వచ్చిన వైద్య సిబ్బంది రేఖను పరీక్షించగా అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు. సమీపంలో ఉన్న సీసీటీపీ ఫుటేజీల ఆధారంగా రాంకీ సిబ్బంది.. రేఖ మృతికి కారణమని గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారించగా అసలు విషయం తెలిసింది. మృతురాలు రేఖ కుమార్తె సోని ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రీవాణి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కౌలు రైతులకు, ఉపాధి హామీ కూలీలకు రైతు భరోసా ఇవ్వాలని - బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న



సత్యమేవ జయతే – ములుగు ములుగు : ప్రజా పాలన పేరుతో కౌలు రైతులను, భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలను ఆదుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆరోపించారు. గత ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్ లో ప్రకటించిన ఇందిరమ్మ రైతు భరోసా పేరిట కౌలు రైతులకు 15 వేలు , భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఏడాదికి రైతు భరోసా ఇస్తాం అని ప్రకటించి ఇప్పుడు చేతులు దులుపుకున్నారు అని తెలిపారు. అదే విధంగా గత పంటకు గానూ రైతులకు బోనస్ ఇస్తాం అని చెప్పి రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని, రైతులను అన్ని విధాలా నష్టం చేస్తుందని ఆయన తెలిపారు. రైతు కూలీలు,భూమి లేని రైతులకు రైతు బీమా పథకం వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు.


# గుండె లయ తప్పితే..?

బీపీ, షుగర్ లాంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతుండడంతో గుండెపోటుతో పాటుగా ఈ ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య కూడా పెరుగుతున్నది.

గుండెజబ్బులు అనగానే వెంటనే గుండెపోటు గుర్తుకొస్తుంది. కానీ గుండెపోటు సమస్య మాదిరిగానే గుండెజబ్బు కూడా ఉంటుంది. హృదయ స్పందనలో తేడాల వల్ల ఆర్టియల్ ఫైబ్రిలేషన్ అనే సమస్య ఇటీవల కాలంలో ఎక్కువైందన్నారు ఎస్టేర్ ప్రైమ్ ఆస్పత్రి ఇంటర్వేన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రఘు. బీపీ, షుగర్ లాంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతుండడంతో గుండెపోటుతో పాటుగా ఈ ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య కూడా పెరుగుతున్నది. కాబట్టి దీనిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని డాక్టర్ రఘు సూచించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్టియల్ ఫైబ్రిలేషన్ వ్యాధికి గల కారణాలు, నివారణోపాయాలను వివరించారు.

**ఆర్టియల్ ఫైబ్రిలేషన్ అంటే?**

గుండె సాధారణంగా నిమిషానికి 72 సార్లు కొట్టుకుంటుంది. ఈ హృదయ స్పందన ఒక క్రమపద్ధతిలో ఉండాలి. రెండు హార్ట్ బీట్ల మధ్య గ్యాప్ ఎక్కువైనా, తక్కువైనా హృదయ స్పందనలో తేడా వస్తుంది. దాంతో గుండె మరింత వేగంగా కూడా కొట్టుకోవచ్చు. ఇలా హృదయ స్పందనల్లో ఏర్పడే అపసవ్యతలనే ఆర్టియల్ ఫైబ్రిలేషన్ అంటారు. దీనివల్ల శరీరంలోని అవయవాలకు రక్తం సక్రమంగా సరఫరా కాదు. దాంతో రక్తం అంతా గుండె గదుల్లోనే పేరుకుపోతుంది. ఇలా నిల్వ కాబడిన రక్తాన్ని క్రమంగా గడ్డలుగా ఏర్పరుస్తుంది. ఈ రక్తం గడ్డలు గుండెకు మాత్రమే పరిమితం కాకుండా శరీరం అంతటా ప్రయాణిస్తాయి. ఇవి మెదడుకు సులువుగా వెళ్తాయి. అలా మెదడు రక్తనాళాల్లో ఈ గడ్డలు చేరినప్పుడు మెదడుకు రక్తసరఫరాలో అంతరాయం కలిగి బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది. పక్షవాతం రావడానికి 40 నుంచి 50 శాతం ఏట్రియల్ ఫిబ్రిలేషనే కారణం.



**ఎలా కనుక్కోవడం?**

ఆర్టియల్ ఫైబ్రిలేషన్ వల్ల హృదయ స్పందనల్లో వచ్చే హెచ్చుతగ్గులు స్థిరంగా ఉండవు. ఒక్కసారిగా తేడాలు వచ్చి, మళ్లీ మామూలవ్వొచ్చు. అందువల్ల ఈ సమస్యను ఈసీజీ ద్వారా తెలుసుకోవడం కూడా కొన్నిసార్లు కష్టం అవుతుంది. వైద్య సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన తరువాత హృదయ స్పందనల రేటును రికార్డు చేయడానికి అనేక రకాల డివైస్‌లు వచ్చాయి. యాపిల్ వాచ్‌లు, ప్రత్యేకమైన సాంకేతికత ద్వారా రూపొందించిన దుస్తుల ద్వారా కూడా వీటిని రికార్డు చేయవచ్చు. ఇంప్లాంటబుల్ లూప్ రికార్డర్ ద్వారా ఒక మైక్రోచిప్‌ని చర్మంలో అమర్చి, ఆర్టియల్ ఫైబ్రిలేషన్‌ను కనుక్కోవచ్చు. అయితే బీపీ, షుగర్ లాంటి వ్యాధులున్నవాళ్లు, అప్పటికే గుండెపోటు రావడం, గుండె పంపింగ్ సామర్థ్యం తక్కువగా ఉన్నవాళ్లు, ర్యుమాటిక్ హార్ట్ డిసీజ్ ఉన్నవాళ్లు, ఒకసారి స్ట్రోక్ వచ్చిన వాళ్లు ఈ పరీక్షల ద్వారా ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య ఉందో లేదో చెక్ చేయించుకోవాలి. ఈ సమస్య ఉన్నవాళ్లలో గుండెదడ, ఆయాసం ఉంటాయి. ఎప్పుడూ నీరసంగా ఉంటుంటారు. కానీ పెద్దవాళ్లయితే వయసు వల్ల వచ్చిన నీరసం అని సరిపెట్టుకుంటుంటారు. కానీ అశ్రద్ధ చేయకూడదు. షుగర్ ఉండి, ఇలాంటి లక్షణాలుంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించాలన్నారు.

**ఎందుకిలా?**

సాధారణంగా వయసు పెరిగినాకొద్దీ శరీరంలోని అవయవాల్లో తేడాలు వస్తాయి. వాటి పనితీరు మందగిస్తుంది. అలా గుండె కొట్టుకోవడంలో కూడా సమస్యలు ఉత్పన్నమవుతాయి. దీనికి తోడు ఆధునిక జీవనశైలి వల్ల ముంచుకొచ్చిన అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధులు ఉన్నవాళ్లలో కూడా ఈ ఆర్టియల్ ఫైబ్రిలేషన్ సమస్య వచ్చే అవకాశం ఎక్కువ. అంతేకాదు, ర్యుమాటిక్ హార్ట్ డిసీజ్ వల్ల కూడా గుండె కొట్టుకోవడంలో తేడాలు వస్తాయి.

**పరిష్కారం ఎలా.?**

మందుల ద్వారా గుండె గదుల్లో రక్తం గడ్డ కట్టకుండా చేయవచ్చు. నోటి ద్వారా తీసుకునే యాంటి కోయాగ్యులెంట్ మందులు 65 నుంచి 70 శాతం స్ట్రోక్ రిస్క్ రాకుండా నివారిస్తాయి. అయితే వీటి వల్ల రక్తస్రావం అయ్యేందుకు ఆస్కారం ఉంటుంది. అందువల్ల ఇప్పుడు కొత్త మందులు వచ్చాయి. నావల్ యాంటి కోయాగ్యులెంట్స్ అనే ఈ మందులు మరింత సమర్థవంతంగా పనిచేస్తాయి. రక్తస్రావం అయ్యే అవకాశం చాలా తక్కువ. ఈ సమస్య ఉన్నప్పటికీ మంచి చికిత్సలున్నాయి. కాబట్టి అవగాహన పెంచుకుని, సకాలంలో డాక్టర్‌ను సంప్రదించాలని డాక్టర్ రఘు సూచించారు.

# బరువు దించే.. బేరియాట్రిక్ కాలం మారుతున్నది...

విధానాలు, ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. దాదాపు అన్ని పనులూ టెక్నాలజీ సాయంతోనే జరిగిపోతున్నాయి. దీంతో శారీరక శ్రమ తగ్గిపోయింది. ఈ ధోరణి ఊబకాయానికి దారితీస్తున్నది. బరువు పెరిగేకొద్దీ జీవితం బరువుగా మారిపోతుంది. అయినా, నిర్లక్ష్యం చేస్తే తీవ్ర అనారోగ్య సమస్యలు రావచ్చు. ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదమూ ఉంది. బేరియాట్రిక్ సర్జరీలాంటి విధానాలతో ఊబకాయ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.



**ఎవరికి చేయవచ్చు?**

బేరియాట్రిక్ సర్జరీ.. బరువును నియంత్రించే శస్త్రచికిత్స. ఇది 'బ్యరోస్' (బరువు) అనే పదం నుంచి వచ్చింది. అయితే, ఈ సర్జరీకి కొన్ని మార్గదర్శకాలు ఉన్నాయి. 40 బీఎంఐ (బాడీ మాస్ ఇండెక్స్)కంటే ఎక్కువ బరువు ఉన్నా.. లేదా 35 బీఎంఐ కంటే ఎక్కువ ఉండి.. మధుమేహం, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, ఊపిరితిత్తులపై ఒత్తిడి (అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా) తదితర సమస్యలతో బాధపడుతున్నా.. బేరియాట్రిక్ సర్జరీ చేయాలని ఓ నియమం. గత ఏడాది ఈ మార్గదర్శకాలకు కొన్ని మార్పులు చేశారు. ఆ ప్రకారం.. బీఎంఐ 35 కంటే ఎక్కువగా ఉన్నా.. బీఎంఐ 30 కంటే ఎక్కువ ఉండి వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నా.. బేరియాట్రిక్ సర్జరీ చేయవచ్చు. భారతీయుల విషయానికొస్తే.. బీఎంఐ 27 కంటే ఎక్కువ ఉంటూ.. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు నిరభ్యంతరంగా ఈ సర్జరీకి వెళ్లవచ్చు.

**బీఎంఐ ప్రకారం..** ఒక వ్యక్తి బరువు (కిలోలలో)ను ఎత్తు (మీటర్ స్కేర్‌లలో)తో భాగిస్తే వచ్చే ఫలాన్నే సదరు వ్యక్తి బీఎంఐగా పరిగణిస్తారు. సాధారణ వ్యక్తుల బీఎంఐ 18-27 మధ్య ఉండాలి. అదే,18 కంటే తక్కువ ఉంటే పోషకాల లోపంతో బాధపడుతున్నట్టు. బీఎంఐ 27.5 కంటే ఎక్కువైతే ఊబకాయంగా పరిగణించవచ్చు.బీఎంఐ 35 కంటే ఎక్కువైతే.. మార్బిడ్ ఒబేసిటీ. ప్రాణాంతక ఊబకాయంగా భావించాలి. బీఎంఐ 50 కంటే ఎక్కువైతే.. 'సూపర్ ఒబేసిటీ'గా పరిగణిస్తారు. ఇది చాలా ప్రమాదకర స్థాయి. శరీరం రోగాల పుట్టగా మారిపోవచ్చు.

**జాగ్రత్తలు :** బీఎంఐ 25 స్థాయిలో ఉన్నప్పుడే అప్రమత్తమైతే మంచిది. ఆరోగ్యకరమైన ఆహార విధానాన్ని కొనసాగించాలి. చెడు కొవ్వులకు, ప్రాసెస్ చేసిన ఆహారానికి దూరంగా ఉండాలి.రోజూ అరగంట అయినా వ్యాయామం చేయాలి. ఒత్తిడి పెంచుకోకూడదు. మూడుపదుల తర్వాత తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలి. బరువు పెరగడం వల్ల.. షుగర్ స్థాయి పెరుగుతుంది. ఊపిరితిత్తులపై ఒత్తిడి పెరుగుతుంది. ఫలితంగా శ్వాస సమస్య ఏర్పడుతుంది. సీ-పాప్ యంత్రాలు వాడాల్సిన పరిస్థితి ఉత్పన్నం అవుతుంది.

**కీళ్లనొప్పులు వస్తాయి...**

మహిళల్లో సంతానలేమి (ఇన్‌ఫెర్టిలిటీ) సమస్య వస్తుంది. ఫ్యాటీలివర్ ఏర్పడి.. సిరోసిస్‌కు దారితీసే ప్రమాదం ఉంది.

**నిర్ధారణ పద్ధతులు :** ఒక వ్యక్తి అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్న విషయాన్ని శాస్త్రీయంగా గుర్తించేందుకు రెండు పద్ధతులు ఉన్నాయి. మొదటిది.. అందరికీ తెలిసిన బీఎంఐ. రెండోది.. వెయిస్ట్ హిప్ రేషియో (నడుము/తుంటి నిష్పత్తి). ఈ నిష్పత్తి మహిళల్లో 0.8 కంటే తక్కువ ఉండాలి. పురుషుల్లో 1 కంటే తక్కువ ఉండాలి. అనంతరం రక్తపరీక్షలు, ఊపిరితిత్తులు, గుండె పరీక్షల ద్వారా ఏ అవయవంపై ఎంత ఒత్తిడి పడుతుందో తెలుసుకోవచ్చు.

**చికిత్సా విధానాలు :** అధిక బరువుకు రెండురకాల ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఒకటి సర్జికల్ పద్ధతి. దీన్నే బేరియాట్రిక్ సర్జరీ అంటారు. రెండోది.. ఎండోస్కోపిక్ పద్ధతి. బేరియాట్రిక్ పద్ధతిలో న్యూరో హార్మోనల్ సైకిల్‌ను నియంత్రించడంతో పాటు శరీరంలోని ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గించి, ఇన్సులిన్ ఊటను బాగా పెంచుతారు. ఫలితంగా జీవక్రియ వేగవంతమై, కొవ్వు కరిగిపోతుంది. బేరియాట్రిక్ సర్జరీకి పెద్దగా సమయం పట్టదు. మొత్తం శస్త్రచికిత్స గంటన్నర నుంచి రెండు గంటల్లో పూర్తవుతుంది. రోగిని నాలుగు రోజుల్లో డిశ్చార్జ్ చేయవచ్చు. శస్త్ర చికిత్స జరిగిన 10 రోజుల తరువాత రోగులు సాధారణ జీవనాన్ని గడపవచ్చు.

**ఎండోస్కోపిక్ పద్ధతి :** ఇది కూడా సురక్షితమైన విధానమే. కాకపోతే, 27-30 బీఎంఐ ఉన్నవారికే ఎండోస్కోపీ ద్వారా చికిత్స చేస్తారు. ఇందులో మళ్లీ రెండురకాలు. ఇంట్రాగ్యాస్ట్రిక్ బెలూన్ ఈ పద్ధతిలో రోగి పొట్టలోకి సెలైన్ నింపిన సిలికాన్ బెలూన్ పంపుతారు. దాదాపు ఆరు నెలల తర్వాత.. దాన్ని ఎండోస్కోపీ పద్ధతిలో తొలగిస్తారు. రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి ఆ తర్వాత మరో బెలూన్ పంపాలా లేదా అనేది నిర్ణయిస్తారు.

**బేరియాట్రిక్ సర్జరీతో ఉపయోగాలు**

70-80 శాతం అదనపు బరువు తగ్గిపోతుంది.
80-90 శాతం టైప్-2 డయాబెటిస్ నియంత్రణలోకి వస్తుంది.
70-80శాతం అధిక రక్తపోటు అదుపులోకి వచ్చేస్తుంది.
ఊపిరితిత్తులపై ఒత్తిడి తగ్గిపోతుంది. ఇక, సీ-పాప్ అవసరం ఉండదు.
మహిళల్లో సంతానలేమి సమస్య తీరిపోతుంది.అవయవ మార్పిడి అవసరమైన రోగులకు తగిన అవయవాలు లభిస్తాయి. ఎందుకంటే, అధిక బరువు సమస్య ఉన్న వారికి.. వారి పరిమాణానికి సరిపడా అవయవాలు లభించడం కష్టం.

**ఎండోస్లీవ్ :** ఎండోస్కోపిక్ స్లీవ్ గ్యాస్ట్రోప్లాస్టీ.. పద్ధతిలో రోగి పొట్ట సైజును తగ్గిస్తారు. దీంతో, ఇట్టే పొట్ట నిండిపోతుంది. తక్కువ ఆహారం తీసుకుంటారు. ఈ రెండు పద్ధతుల్లోనూ ఇన్‌పేషెంట్‌గా ఉండాల్సిన అవసరం రాదు. దాదాపుగా అదే రోజు డిశ్చార్జ్ చేస్తారు. తొలుత కొంత అసౌకర్యంగా అనిపించినా.. వెంటనే సర్దు కుంటుంది. ఈ విధానాల్లో తీవ్ర దుష్ఫలితాలు ఉండవు. అన్నిటికీ మించి ఊబకాయం వల్ల వచ్చే ప్రాణాపాయం తప్పుతుంది.

# తమలపాకుతో చాలా లాభాలు

**తమలపాకు ఆరోగ్యానికి మంచిది. ఇందులో కాల్షియం, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ సాయపడుతుంది. తమలపాకు తింటే మరెన్నో ఉపయోగాలు..**



ప్రతి రోజు 7 తమలపాకులను ఉప్పుతో కలిపి ముద్దగా నూరి వేడినీళ్లతో తీసుకుంటే బోద వ్యాధితో బాధపడుతున్న వారికి చక్కని ఫలితం కనిపిస్తుంది. తమలపాకు రసాన్ని రెండు కళ్లలోనూ చుక్కలుగా వేస్తే రేచీకటి సమస్య క్రమంగా తగ్గుతుంది. తమలపాకు రసాన్ని టీ స్పూన్ మోతాదులో తీసుకుంటే గుండె పనితీరు మెరుగుపడుతుంది. ఎక్కువగా కూర్చొని పనిచేసేవారికి సాధారణంగా ఎదురయ్యే సమస్య వెన్నునొప్పి. వేడిగా ఉండే తమలపాకు రసాన్ని కొబ్బరినూనెతో కలిపి బాగా మిక్స్ చేసి, వెన్నుకు మర్దన చేయడం వల్ల తక్షణ ఉపశమనం కలుగుతుంది. శ్వాస సంబంధిత సమస్యతో బాధపడేవారు ఆవనూనెను గోరువెచ్చగా చేయాలి. దీనిలో తమలపాకును నానబెట్టి ఈ మిశ్రమాన్ని ఛాతి మీద రాస్తే ఉపశమనం దొరుకుతుంది.రోజూ ఒక తమలపాకును తింటే మలబద్ధకం సమస్య తగ్గిపోతుంది. దెబ్బలు తగిలినప్పుడు వాపు, రక్తం గడ్డ కట్టడం లాంటివి జరిగినప్పుడు తమలపాకును వేడి చేసి వాపు లేదా రక్తం గడ్డ కట్టిన ప్రాంతంలో కట్టులాగా కడితే వెంటనే ఉపశమనం కలుగుతుంది.భోజనం తర్వాత తమలపాకు తింటే నోరు శుభ్రమవుతుంది. ఇది జీర్ణక్రియకు బాగా తోడ్పడుతుంది. కానీ ఈ ఆకును అధికంగా తీసుకుంటే అనర్థాలు ఎదురవుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పాన్, ఇతర ఏ రూపంలో అయినా రోజుకు ఒక ఆకును మించి తీసుకోవద్దని చెబుతున్నారు.చుండ్రు సమస్యతో బాధపడుతున్నవారు తమలపాకులను ముద్దగా చేసి తలకు పట్టించాలి. గంటసేపు ఆగి తలస్నానం చేస్తే చుండ్రు సమస్య తగ్గుతుంది. ఇలా చుండ్రు సమస్య తగ్గేవరకు వారానికి రెండుసార్లు చొప్పున చేయవచ్చు.

# చలికాలంలో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడండిలా..!


చలికాలం వచ్చిందంటే చాలు.. పెద్దలకే కాదు.. పిల్లలకూ శ్వాస కోశ సమస్యలు ఎదురవుతుంటాయి. దగ్గు, జలుబు, జ్వరం తదితర అనారోగ్య సమస్యలు పెద్దల కన్నా పిల్లల్నే ఎక్కువగా ఇబ్బందులకు గురిచేస్తాయి. ఈ క్రమంలో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడడం చాలా అవసరం. కింద సూచించిన పలు సలహాలను పాటిస్తే చలికాలంలో పిల్లల్ని ఇన్‌ఫెక్షన్లు, శ్వాసకోశ సమస్యల బారి నుంచి కాపాడవచ్చు. మరి ఆ సలహాలు, సూచనలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..! చలికాలంలో పిల్లలు పొద్దున్నే నిద్ర లేవడానికి బద్ధకిస్తుంటారు. ఈ సమస్య లేకుండా చేయాలంటే.. పిల్లల్ని రాత్రిపూట త్వరగా పడుకోబెట్టాలి. అలాగే తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారాలను రాత్రి పూట ఇవ్వాలి. దీంతోపాటు పాలను కూడా తాగించాలి. దీంతో చక్కగా నిద్ర పడుతుంది. ఉదయాన్నే ఉత్సాహంగా నిద్ర లేస్తారు. చలికాలంలో రాత్రి లేదా పగలు ఎప్పుడైనా సరే పిల్లలు బయటకు వెళ్తుంటే ఉన్ని దుస్తులు వేయాలి. ఈ కాలంలో ఐస్‌క్రీములు, కూల్ డ్రింక్‌లు వంటివి కొనివ్వడం మానేయాలి. పిల్లల తలను కప్పి ఉంచేలా స్వెటర్, మంకీ క్యాప్‌లను ధరింపజేయాలి. చలికి పాదాలు పగలకుండా ఉండేందుకు సాక్సులు, షూ ధరింపజేయాలి. చేతులకు గ్లోవ్స్ వేయాలి.







# అన్ని ఫ్లూ జ్వరాలకీ ఒకే వ్యాక్సిన్!



జలుబు, దగ్గులతో అతలాకుతలం చేసేది ఫ్లూ. ఇప్పటికే కొన్ని రకాల ఫ్లూ వైరస్‌లకి వ్యాక్సిన్లు ఉన్నాయి. కాని కొన్ని రకాల వైరస్‌ల వల్ల కలిగే ఫ్లూని ఏమీ చేయలేకపోతున్నాం. అయితే ఇప్పుడు అన్ని రకాల ఫ్లూ వైరస్‌లనూ నియంత్రించడానికి ఒకే వ్యాక్సిన్‌ను రూపొందించడానికి కసరత్తు జరుగుతోంది. జలుబుకు మందులు వాడితే వారంరోజుల్లో వాడకపోతే ఏడు రోజుల్లో తగ్గుతుందని ఓ మాట ఉండనే ఉంది.

అంటే జలుబును నియంత్రించే సరైన చికిత్స లేదని అర్థం. జలుబు కొన్ని వేల రకాల వైరస్‌లలో ఏదో ఒకదానివల్ల కలుగుతుంది. ఇవన్నీ ఫ్లూ వైరస్‌లే. అందుకే ఇన్ని రకాల వైరస్‌లకు వ్యాక్సిన్లు తయారుచేయడం కష్టమైంది. కాని ఇప్పుడు అన్నిటికీ కలిపి ఒకే వ్యాక్సిన్‌ను తీసుకొచ్చే పనిలో ఉన్నారు పరిశోధకులు. ఫ్లూ వైరస్‌ల ఉపరితలం మీద హీమాగ్లుటినిన్ అనే ప్రొటీన్ ఉంటుంది. హోస్ట్ కణాలపై దాడి చేయడానికి ఇదే మార్గదర్శనం చేస్తుంది.

ఈ ప్రొటీన్ వల్లనే వైరస్ మనల్ని ఇన్‌ఫెక్ట్ చేస్తుంది. ఈ హీమాగ్లుటినిన్‌లో తల (హెడ్), తోక (స్టాక్) అనే రెండు భాగాలుంటాయి. వీటిలో తల భాగం అన్ని వైరస్‌లలో ఒకేలా ఉండదు. కాని స్టాక్ మాత్రం దాదాపుగా ఒకేలా ఉంటుంది. అందువల్ల హీమాగ్లుటినిన్ స్టాక్‌ను టార్గెట్ చేస్తూ వ్యాక్సిన్‌ను తయారుచేయవచ్చని భావిస్తున్నారు సైంటిస్టులు. ఇందుకోసం కైమెరిక్ హీమాగ్లుటినిన్ అనే ప్రొటీన్ రకంపై పరిశోధనలు కొనసాగిస్తున్నారు. ఈ పరిశోధనలు విజయవంతం అయితే యూనివర్సల్ ఇన్‌ఫ్లుయెంజా వ్యాక్సిన్ రాక ఎంతో దూరంలో ఉండదంటున్నారు ప్రొఫెసర్ ఫ్లోరియన్ క్రామర్.

# ఇప్పుడు ఈ రహదారులపై టోల్ ట్యాక్స్ రూ. 317 కాదు.. రూ. 153 మాత్రమే..




మీరు ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు లేదా సొరంగాలు ఉన్న హైవేలపై కూడా ప్రయాణిస్తుంటే ఈ వార్త మీ కోసమే. కేంద్ర ప్రభుత్వం అటువంటి హైవేలపై టోల్ రేట్లను సగానికి తగ్గించాలని నిర్ణయించింది. ఈ నియమాలు ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, సొరంగాలు వంటి రోడ్లకు వర్తించనున్నాయి. రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయాన్ని ఆమోదించింది. అలాగే రాబోయే కొద్ది రోజుల్లో దీనికి సంబంధించి నోటిఫికేషన్ జారీ చేయబడుతుంది. ప్రభుత్వ ఈ నిర్ణయం తర్వాత ఇప్పుడు ఫ్లైఓవర్లు, సొరంగాలతో కూడిన హైవేలపై ప్రయాణించడం మునుపటి కంటే చౌకగా మారుతుంది. ఇప్పటివరకు ఈ హైవేలపై టోల్ రేట్లు సాధారణ హైవేలతో పోలిస్తే 10 రెట్లు వరకు ఉండేవి. ఇప్పుడు అది కేవలం 5 రెట్లు తగ్గింపు ఉండనుంది. రూ. 317 బదులుగా రూ. 153 మాత్రమే వసూలుపట్టణ ప్రాంతాల్లో నిర్మించిన రహదారులు, బైపాస్‌లను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది. ఇక్కడ నిర్మాణ వ్యయం ఎక్కువగా ఉంటుంది. ఎక్కువ భాగం ఫ్లైఓవర్లు లేదా సొరంగాలు వంటి నిర్మాణాలతో రూపొందిస్తారు.

ఉదాహరణకు.. ఢిల్లీలోని ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేను తీసుకోవచ్చు. ఈ ఎక్స్‌ప్రెస్‌వే 28.5 కి.మీ పొడవు ఉంది. అందులో 21 కి.మీ నిర్మాణాలు. ప్రస్తుత టోల్ రేట్ల ప్రకారం, దీనిపై వన్-వే కారు ప్రయాణానికి దాదాపు రూ. 317 ఖర్చవుతుంది. ఇందులో స్ట్రక్చర్ భాగానికి రూ. 306, సాధారణ భాగానికి రూ. 11 వసూలు చేస్తారు. కానీ కొత్త నియమాలు అమల్లోకి వచ్చిన తర్వాత టోల్ రూ. 153 మాత్రమే అవుతుంది. అంటే ప్రయాణీకులు నేరుగా 50% కంటే ఎక్కువ ఆదా చేస్తారు.

ఈ నిర్ణయం పట్టణ రింగ్ రోడ్డు, బైపాస్, హైవేను ప్రతిరోజూ ఉపయోగించే ప్రయాణికులకు అత్యంత ప్రయోజనకరంగా ఉంటుంది. మరోవైపు, ప్రైవేట్ వాహనాలకు వార్షిక టోల్ పాస్ తీసుకున్న వారికి ఇది పెద్దగా తేడాను కలిగించదు. ఈ మార్పు తర్వాత రాబోయే కాలంలో పట్టణ ప్రాంతాల్లో నిర్మించనున్న కొత్త హైవే ప్రాజెక్టులు ప్రయాణికుల జేబులపై పెద్దగా ప్రభావం చూపవు. అలాగే ట్రాఫిక్‌ను సజావుగా చేయడంలో సహాయపడతాయి.

## వ్యాపారం

# హైడ్రోజన్ వాహనాల నంబర్ ప్లేట్ కలర్ ఏంటో తెలుసా? ప్రభుత్వం ముసాయిదా




ప్రస్తుతం భారతదేశంలో హైడ్రోజన్ ఇంధనంతో నడిచే వాహనాల సంఖ్య చాలా తక్కువగా ఉంది. టాటా మోటార్స్, టయోటా వంటి కొన్ని ఎంపిక చేసిన ఆటో కంపెనీలు దీనిపై పైలట్ ప్రాజెక్టులను ప్రారంభించాయి. అదే సమయంలో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ కింద..%కేంద్ర ప్రభుత్వం హైడ్రోజన్ ఇంధన వాహనాల కోసం ప్రత్యేక నంబర్ ప్లేట్ వ్యవస్థను ప్రతిపాదించింది. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ శుక్రవారం ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేసి ఈ సమాచారాన్ని అందించింది. ఈ ప్రతిపాదన ప్రకారం, ఇప్పుడు హైడ్రోజన్ వాహనాలను గుర్తించడానికి ప్రత్యేక రంగులతో కూడిన నంబర్ ప్లేట్లను ఉపయోగిస్తారు. మంత్రిత్వ శాఖ ప్రతిపాదన ప్రకారం.. వాహనం హైడ్రోజన్-శక్తితో నడిచే వాణిజ్య వాహనం అయితే, దాని నంబర్ ప్లేట్ పైభాగం ఆకుపచ్చగా, దిగువ భాగం నీలం రంగులో ఉంటుంది. దానిపై నంబర్లు పసుపు రంగులో రాసి ఉంటాయి. మరోవైపు వాహనం ప్రైవేట్ ఉపయోగం కోసం అయితే నంబర్ ప్లేట్ పైభాగం ఆకుపచ్చగా, దిగువ భాగం నీలం రంగులో ఉంటుంది. ఇది కాకుండా దానిపై నంబర్లు తెలుపు రంగులో రాసి ఉంటాయి. అదే సమయంలో వాహనం అద్దె క్యాబ్ (ఆన్ రెంట్ టాక్సీ) అయితే, నంబర్ ప్లేట్ పై భాగం నలుపు, దిగువ భాగం నీలం రంగులో ఉంటుంది. దానిపై రాసిన సంఖ్యలు పసుపు రంగులో ఉంటాయి. దీని కోసం మంత్రిత్వ శాఖ సూచనలు, అభ్యంతరాలను కోరింది. ఆ తర్వాత దీనిని అమలు చేయవచ్చు.

సాంప్రదాయ పెట్రోల్, డీజిల్‌కు బదులుగా హైడ్రోజన్ వాయువును ఉపయోగించే వాహనాలను హైడ్రోజన్-శక్తితో నడిచే వాహనాలు అంటారు. వీటిని ఇంధన సెల్ ఎలక్ట్రిక్ వాహనాలు (%ఖీజజుఎ%) అని కూడా అంటారు. ఈ వాహనాలు విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి హైడ్రోజన్, ఆక్సిజన్ రసాయన ప్రతిచర్యను ఉపయోగిస్తాయి. ఉద్గారంగా నీటిని మాత్రమే విడుదల చేస్తాయి. దీని అర్థం ఈ వాహనాల వల్ల కలిగే కాలుష్యం దాదాపుగా చాలా తక్కువ. ప్రస్తుతం భారతదేశంలో హైడ్రోజన్ ఇంధనంతో నడిచే వాహనాల సంఖ్య చాలా తక్కువగా ఉంది. టాటా మోటార్స్, టయోటా వంటి కొన్ని ఎంపిక చేసిన ఆటో కంపెనీలు దీనిపై పైలట్ ప్రాజెక్టులను ప్రారంభించాయి. అదే సమయంలో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ కింద 2047 నాటికి క్లీన్ ఎనర్జీతో నడిచే వాహనాలను ప్రోత్సహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దశ భారతదేశంలో హైడ్రోజన్ వాహనాలను గుర్తించడం, ట్రాక్ చేయడం సులభతరం చేస్తుంది. నగరంతో సహా ప్రజలు కూడా పెద్ద ఎత్తున కాలుష్యం నుండి ఉపశమనం పొందుతారు.

# చరిత్ర సృష్టించిన లేడీ కోహ్లీ.. 51 బంతుల్లోనే.. తొలి ప్లేయర్‌గా రికార్డ్



: ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి అంతర్జాతీయ మ్యాచ్‌లో స్మృతి మంధానా 51 బంతుల్లో సెంచరీ సాధించి చరిత్ర సృష్టించింది. మూడు ఫార్మాట్లలోనూ (టెస్టు, వన్డే, %ు20×%) సెంచరీలు చేసిన తొలి భారతీయ మహిళా క్రికెటర్‌గా నిలిచింది. కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ, 112 పరుగుల అద్భుత ఇన్నింగ్స్ ఆడింది. ఈ విజయవంతమైన ఇన్నింగ్స్‌తో భారత జట్టు 210 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ గడ్డపై అత్యధిక %ు20×% స్కోరు కూడా ఇదే. భారత మహిళల క్రికెట్ జట్టు స్టార్ ఓపెనర్ స్మృతి మంధానా అరుదైన ఘనత సాధించింది. ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి %ు%20 అంతర్జాతీయ మ్యాచ్‌లో కేవలం 51 బంతుల్లోనే తన తొలి %ు20×% సెంచరీని నమోదు చేసి చరిత్ర సృష్టించింది. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లలో (టెస్టు, వన్డే, %ు20×%) సెంచరీలు సాధించిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా నిలిచింది. టెంట్ బ్రిడ్జ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ తలకు గాయం కావడంతో విశ్రాంతి తీసుకుంది. దీంతో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన మంధానా, ముందుండి నడిపించి తన బ్యాటింగ్‌తో అదరగొట్టింది. టాస్ గెలిచి ఇంగ్లాండ్ ఫీల్డింగ్ ఎంచుకోగా, భారత్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన మంధానా, షఫాలీ వర్మతో కలిసి ఇంగ్లాండ్ బౌలర్లపై ఆరంభం నుంచే విరుచుకుపడింది. మంధానా తన ఇన్నింగ్స్‌లో 4 ఫోర్లు, 3 సిక్సర్లు బాదింది. కేవలం 51 బంతుల్లోనే శతకాన్ని పూర్తి చేసుకుని, 112 పరుగులు (62 బంతులు) చేసి ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో ఔటైంది. ఆమె అద్భుతమైన బ్యాటింగ్‌తో భారత జట్టు 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి భారీగా 210 పరుగులు చేసింది. ఇది ఇంగ్లాండ్ గడ్డపై భారత మహిళల జట్టు చేసిన అత్యధిక %ు20×% స్కోరు కూడా. రికార్డుల మీద రికార్డులు..తొలి భారత మహిళా క్రికెటర్: టెస్టు, వన్డే, %ు20× -% మూడు ఫార్మాట్లలో సెంచరీలు చేసిన మొదటి భారత మహిళా క్రికెటర్‌గా నిలిచింది. అంతర్జాతీయంగా ఈ జాబితాలో హీథర్ నైట్, టామీ బ్యూమాంట్, లారా వోల్వార్డ్, బెత్ మూనీ వంటి ఐదుగురు ప్రముఖ ఆటగాళ్లు మాత్రమే ఉన్నారు.

రెండో అత్యంత వేగవంతమైన శతకం: భారత మహిళల %ు20×% క్రికెట్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ 49 బంతుల్లో చేసిన సెంచరీ తర్వాత, మంధానా 51 బంతుల్లో సాధించిన శతకం రెండో అత్యంత వేగవంతమైనది. మంధానా కేవలం బ్యాటింగ్‌తోనే కాకుండా, కెప్టెన్‌గానూ తన బాధ్యతను సమర్థంగా నిర్వర్తించింది. ఆమె దూకుడైన ఆటతీరు, నిలకడైన ప్రదర్శన భారత జట్టుకు ఎంతో కీలకం. ఈ సెంచరీ ఆమె టాప్ ఫామ్‌ను తిరిగి సాధించిందని, %ు%20 ఫార్మాట్‌లో మ్యాచ్ విన్నర్‌గా ఆమె సామర్థ్యాన్ని మరోసారి చాటింది. ఈ అద్భుతమైన ప్రదర్శనతో ఇంగ్లాండ్‌పై భారత జట్టు సిరీస్‌ను ఘనంగా ప్రారంభించింది.

## క్రీడలు

# ఆ మ్యాచ్‌కు ముందే ముప్పు.. హోటల్ నుంచి బయటకు వెళ్లొద్దన్నారు': రోహిత్ సంచలన వ్యాఖ్యలు




టీ20 ప్రపంచకప్ 2024లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌కు ముందు తమకు తీవ్రమైన భద్రతా ముప్పు ఎదురైందని రోహిత్ శర్మ వెల్లడించారు. ఆటగాళ్లను హోటల్ గదులకే పరిమితం చేశారని, హోటల్ అభిమానులు, మీడియాతో నిండిపోయిందని తెలిపారు. రిషబ్ పంత్ అద్భుత ఇన్నింగ్స్, బుమ్రా అద్భుత బౌలింగ్ ద్వారా థ్రిల్లింగ్ విజయం సాధించినట్లు చెప్పారు. ఈ సంఘటన మ్యాచ్ వెనుక ఉన్న ఒత్తిడిని తెలియజేస్తుంది. టీ20 ప్రపంచకప్ 2024లో చిరకాల ప్రత్యర్థులైన భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్ ఎంత ఉత్కంఠను రేపిందో అందరికీ తెలిసిందే. అయితే, ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌కు ముందు, తెరవెనుక జరిగిన కొన్ని సంచలన విషయాలను టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తాజాగా వెల్లడించాడు. ఆ మ్యాచ్‌కు ముందు తమకు భద్రతా ముప్పు ఉందని, దాని కారణంగా ఆటగాళ్లను హోటల్ గదులకే పరిమితం చేశారని రోహిత్ తెలిపారు. న్యూయార్క్‌లోని నాసావు కౌంటీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ మొదట బ్యాటింగ్ చేసి కేవలం 119 పరుగులు మాత్రమే చేయగలిగింది. అయినా, భారత బౌలర్లు అద్భుతంగా రాణించి పాకిస్తాన్‌ను 113 పరుగులకే కట్టడి చేసి 6 పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విజయాన్ని అందించారు. అయితే, ఈ మ్యాచ్‌కు ముందు తమకు ఎదురైన పరిస్థితులను రోహిత్ 'జియోహాట్‌స్టార్'లో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో పంచుకున్నారు. "భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌కు ముందు, మాకు ఒక ముప్పు ఉందని, ఏదో జరుగుతోందని చెప్పారు. అందుకే, మ్యాచ్‌కు రెండు రోజుల ముందు మమ్మల్ని హోటల్ నుంచి బయటకు వెళ్లడానికి అనుమతించలేదు. అక్కడి నుంచే హీట్ వాతావరణం మొదలైంది" అని రోహిత్ శర్మ వివరించారు. భద్రతా కారణాల దృష్ట్యా ఆటగాళ్లంతా తమ హోటల్ గదుల్లోనే ఉండాల్సి వచ్చిందని, ఆహారాన్ని కూడా గదులకే ఆర్డర్ చేసుకున్నామని తెలిపాడు..

"హోటల్ మొత్తం అభిమానులు, మీడియా జనాలతో నిండిపోయింది, కదలడం కూడా కష్టం అయ్యింది. అప్పుడే ఇది సాధారణ మ్యాచ్ కాదని, ఏదో ప్రత్యేకమైనది జరగబోతోందని అర్థమైంది" అని రోహిత్ పేర్కొన్నాడు. స్టేడియం దగ్గరికి వెళ్లగానే, భారత అభిమానులు, పాకిస్తాన్ అభిమానులు కలిసి డ్యాన్స్ చేస్తూ, ఆనందిస్తూ పండుగ వాతావరణం కనిపించిందని చెప్పుకొచ్చాడు. ఈ వ్యాఖ్యలు మ్యాచ్‌కు ముందు ఆటగాళ్లు ఎదుర్కొన్న తీవ్రమైన భద్రతా ఆందోళనలను వెల్లడిస్తున్నాయి.

# సరి కొత్త రకం సీతాఫలంతో మంచి లాభాలు..





సీతాఫలం పండ్లు అందరికి బాగా తెలిసిన పండు. ఈ పండ్లు ఎక్కువగా గుట్ట ప్రాంతాల్లో , కొండల్లో, రోడ్ల పక్కన , పొలం గట్లలో ఉండేవి. ఈ పండ్లు కేవలం చలికాలంలో మాత్రమే వస్తాయి. ఇప్పుడు రియల్ ఎస్టేట్ వచ్చాక ఈ చెట్లు పెద్దగా కనిపించడం లేదు. ఈ పంట ద్వారా కూడా ప్రస్తుతం రైతులకి మంచి లాభాలు వస్తున్నాయి. సీతాఫలం పండ్ల చెట్లల్లో రెండు కొత్త రకాలు ఉన్నాయి. ఈ రకాలని గ్రాఫ్టింగ్ ద్వారా తయారు చేశారు. ఈ రెండు రకాలని బాలానగర్, సూపర్ గోల్డ్ అని పిలుస్తున్నారు. బాలానగర్ వెరైటీ మొక్కలో చిన్న చిన్న ఆకులు ఉంటాయి. ఈ మొక్క గ్రాఫ్టింగ్ పద్దతిలో సాగు చేశారు. ఈ రకం మొక్కని నాటిన రెండు సంవత్సరాల తర్వాత పంట దిగుబడి వస్తుంది. ఈ మొక్క జూన్ లేదా జులై నెలలో పూతకు వస్తుంది. సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో కోతలు కోసుకోవచ్చు.%రెండో రకం సూపర్ గోల్డ్ రకం. ఈ మొక్క కూడా గ్రాఫ్టింగ్ పద్దతిలో సాగు చేశారు. ఈ రకం మొక్కలను నర్సరీలో ఆరు నెలలు పెంచి రైతులకి ఇస్తారు. మొక్క నాటిన తర్వాత రెండు సంవత్సరాలు రెగ్యులర్గా ట్యూనింగ్ చేయాలి. ఈ మొక్కలని ఏపుగా పెరిగేలా పెంచాలి. ఎక్కువ కొమ్మలు వస్తాయి ఈ రకం మొక్కలో. రెండు సంవత్సరాలు పూర్తి అయ్యాక ఈ చెట్ల నుంచి దిగుబడి రావడం మొదలు అవుతుంది.

రైతుల ప్రాణాలకి ముప్పుగా మారిన టమాట ధర.!%మూడో సంవత్సరం నుంచి ఈ మొక్కలకి నీటిని ఇవ్వకూడదు. ఎండాకాలంలో ఈ మొక్కలు పూర్తిగా రెస్టింగ్ మోడ్లోకి వెళ్తాయి. ఈ కాలంలో ఎక్కువగా ఆకులు రాలిపోతాయి. మే నెలలో ఆకులని కత్తరించాలి. జూన్ నెలలో వర్షాలు రావడంతో ఆకులు చిగురించి మళ్ళీ పూత రావడం మొదలు అవుతుంది. ఈ రకం చెట్లులో స్వీయ పరాగసంపర్కం జరుగుతాయి.

సూపర్ గోల్డ్ రకంలో నవంబర్ నెలలో కోతలు మొదలు అవుతాయి. జనవరి నెల ఆకరిలో కోతలు పూర్తి అవుతాయి. ఈ రెండు రకాలకు కేవలం పూత వచ్చే సమయంలో మాత్రమే నీటిని ఇవ్వాలి. ఆ తర్వాత ఈ పంటకి ఎలాంటి నిర్వహణ పనులు ఉండవు. ఈ చెట్లకి పిండి నల్లి బెడద ఎపుడైనా ఉంటే ఒక లీటర్ నీటిలో 5 గ్రాముల సున్నం కలిపి చెట్లకి పిచికారీ చేయాలి. ఇలా చేస్తే పిండి నల్లి పూర్తిగా తొలగిపోతుంది.

సీతాఫలం పండ్లని పొలం దగ్గరే కొనుకుంటే రైతులు కిలో 50 రూపాయలకి అమ్ముతున్నారు. వ్యాపారులు పొలం దగ్గర కొనుగోలు చేసి మార్కెట్లో ఎక్కువ ధరకి అమ్ముతున్నారు. మార్కెట్లో కిలో 100-150 రూపాయలకి అమ్ముతున్నారు. ఈ చెట్లకి కేవలం నాలుగు నెలలు నీళ్లు, ఎరువులు ఇస్తే చాలు, ఆ తర్వాత ఈ చెట్లకి నీళ్లు కూడా ఇవ్వాల్సిన అవసరం ఉండదు. ఒక ఎకరంలో ఈ పండ్లను సాగు చేస్తే ఒక సీజన్లో 2-3 లక్షల లాభాలు వస్తాయి.

## మొక్కలో హార్మోన్ల ఉత్పత్తి వల్ల కలిగే లాభాలు ఏంటి.?



మనుషులు, జంతువులలో మాదిరిగానే మొక్కలలో హార్మోన్లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మొక్కలలో కొన్ని భాగాల్లో సూక్ష్మ పరిమాణంలో తయారై ఇతర భాగాలకు ప్రయాణం చేసి మొక్క పెరుగుదల, అభివృద్ధిని ప్రభావితం చేస్తాయి. విత్తనం మొలకెత్తటం దగ్గర నుండి చెట్టు పుష్పించి, పిందె, కాయ అభివృద్ధి వరకు ఈ హార్మోన్ల ప్రభావం ఉంటుంది. విత్తనం తయారీ వరకు హార్మోన్లలు ఎక్కువ ప్రభావంగా ఉపయోగపడ్తాయి.

మొక్కలలో తయారయ్యే సహజ హార్మోన్లు 5 రకాలు:

1. ఆక్సిన్లు
2. జిబ్బరిన్లు
3. సైటోకైనిన్లు
4. పెరుగుదల నియంత్రించేవి
5. ఇథలీన్

1. ఆక్సిన్లు : ఇవి ముఖ్యంగా కొత్తగా విభజన చెందిన కణాల పరిమాణం పెరగడానికి ఉపయోగపడ్తాయి. మొక్కలలో సహజంగా తయారయ్యేది ఇండోల్ ఎసిటిక్ ఆమ్లం. విత్తనాలు మొలకెత్తడంలోను, చెట్టు పెరుగుదలకు, పూలు, కాయలు రాలిపోకుండా, వేర్లు పెరగడానికి తోడ్పడుతాయి.

-2023: పీజేటీఎస్ఏయూ లో ఘనంగా ముగిసిన అగ్రి యూత్ సమ్మిట్ -2023

ఆక్సిన్ల 3 రకాలు:

నాఫ్తలీన్ గ్రూపు : నాఫ్తలీన్ ఎసిటిక్ ఆమ్లం, బీటానేఫ్లాక్సీ ఎసిటిక్ ఆమ్లం, మిథైల్ ఎస్టర్ ఆఫ్ ఎన్.ఎ.ఎ.

ఫినాక్సీ గ్రూపు : 2,4 డైక్లోరో ఫినాక్సీ ఎసిటిక్ ఆమ్లం, 2,4,5 %--% ట్రైక్లోరో ఫినాక్సీ.

2. జిబ్బరిలెన్లు : మొక్క కణాలు బాగా పొడవుగా పెరగడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. మొక్కలలో దాదాపు 50 రకాల జిబ్బరిన్లు తయారు అవుతాయి. ఇందులో ముఖ్యమైనది జి.ఎ-3 ఉంటుంది. మొక్కలు పొడవుగా ఎదగటానికి, విత్తనం మొలకెత్తటానికి, గింజలు లేకుండా కాయల అభివృద్ధి వీటిని వాడుతారు.

3. సైటోకైనిన్లు: ఇవి కణ విభజనకు అవసరం అవుతుంది. జియాటిన్ అనబడే సహజమైన సైటోకైనిన్ మొదటిసారిగా మొక్కజొన్న గింజలలో కనుగొన్నారు.

4. పెరుగుదల నియంత్రించే హార్మోన్లు : ఇవి ఆక్సిన్లకు వ్యతిరేకంగా పని చేస్తాయి. మొక్క పెరుగుదలను తగ్గించి త్వరగా పూత రావటానికి వాడుతారు. మొక్కల్లో సహజంగా తయారయ్యే ఇఓటరు ఆబ్సిసిక్ , మాలిక్ హైడ్రజైడ్ , ట్రై-అయిదో బెంజాయిక్ ఆమ్లం. ఆలుగడ్డ, ఉల్లిపాయలు నిలువలో మొలకెత్తకుండా చేయడానికి, గింజలు మొలకెత్తకుండాను, మొక్కల ఎత్తును తగ్గించి, గుబురుగా పెరగడానికి, త్వరగా పూత రావటానికి వాడుతారు.

5. ఇథలీన్: ఇది గాలి రూపంలో పని చేస్తుంది. కాయలు త్వరగా పండటానికి, మంచి రంగు రావడానికి తోడ్పడుతుంది. మామిడి, అనాస మొక్కలలో పూత రావటానికి తోడ్పడుతుంది.

## లిల్లీ పంటను ఇలాంటి నేలలో వేస్తేనే దిగుబడులు వస్తాయి..

లిల్లీ మురిపిస్తుంది. సువాసన లాభాలతో రైతుల మనస్సును మైమరిపిస్తోంది. పెద్దగా చీడపీడల బెడద లేకపోవడంతో సంప్రదాయ పంటలను వదిలిపెట్టి ఉద్యాన పంటలను ఎంచుకుంటున్నారు యువరైతులు. ముఖ్యంగా చీడపీడల లేని లిల్లీ సాగును ఎంచుకుంటున్నారు. దీంతో కొంతమంది రైతులు లిల్లీ పంటతో మంచి దిగుబడులను సాధిస్తు మార్కెట్లో లాభాలను అర్జిస్తున్నారు. అసలు లిల్లీ పంటకు ఎలాంటి నేలలు అవసరం, దానికి ఎలాంటి సస్యరక్షణ చర్యలు చేపట్టాలనే వివరాలు మనం ఇప్పుడు ఏరువాకలో తెలుసుకుందాం

**రోజు వారి ఆదాయాన్ని పొందవచ్చు**

లిల్లీ పంటను ఒకసారి నాటితే.. మూడేళ్ల వరకు పూల ద్వారా రోజు వారి ఆదాయాన్ని పోందవచ్చు.. ఈపంటకు ఇతర ఉద్యాన పంటల లాగా నర్సీరిలపై ఆధారపడే అవసరం లేదు.. ఎందుకంటే ఈపంట సాగుకు అవసరమైన దుంపలను తోటి రైతుల నుంచి సేకరించుకునే సౌలభ్యం ఉంది. మూడేళ్ల వయసున్న తోటల నుంచి సేకరించిన దుంపలను నాటేందుకు వినియోగించాలి. ఈపంటను అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చు అయితే తేలికపాటి ఇసుక నేలలు, ఒండ్రు నేలల, ఎర్ర గరప నేలలు, వీటి సాగుకు చక్కటి అనుకూలంగా ఉంటాయి. పంట వేసిన పొలంలో నీరు నిల్వ ఉండకుండా మురుగు నీటి వసతి కల్పించాలి. లేకుంటే అనేక రకాల వ్యాధులు వ్యాపించి దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంది.

సంవత్సరం పొడవునా ఆదాయాన్ని అందించే లిల్లీ పూల సాగు రైతులకు మంచి లాభాల బాట పట్టిస్తోంది. . పరిమళాలు వెదజల్లే లిల్లీ



పూలను అలంకరణలోను, బొకేలు, సుగంధ తైలాలు ఉత్పత్తిలోనూ అధికంగా వినియోగిస్తారు.


దాంతో లిల్లీ పూలు వాణిజ్యపరంగా ప్రపంచ మార్కెట్లో సైతం అన్ని కాలాల్లో నిలకడైన ధర లభిస్తుండడం వల్ల చాలా మంది రైతులు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. లిల్లీ పూలు సమశీతోష్ణ స్థితి కలిగిన వాతావరణ పరిస్థితుల్లో పెరిగి అధిక దిగుబడులను ఇస్తాయి. ఎకరానికి 60వేల నుంచి 70వేల దిగుబడి వస్తుంది. లిల్లీ పూలను తామర పురుగులు, పేనుబంక, మొగ్గ తొలుచు పురుగు, నెమటోడులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంది.. కాబట్టి ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



గతంలో కంటే ఇప్పుడు పెట్టుబడులు బాగా పెరిగిపోయాయి. మారుతున్న పరిస్థితులు కాలానుగునంగా హెచ్చుతగ్గులు ఆవుతున్నాయి. కనీస మద్దతు ధర లేక రైతులు విలవిల లాడుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నాకు. ఇక కౌలురైతులు పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇలాంటి పరిస్థితులో లిల్లీ పూలసాగు రైతులకు మరింత చేరువగా ఉంటుది. ఒక్కసారి నాటితే మూడు సంవత్సరాల పాటు దిగుబడులు పోందవచ్చు. పెట్టిన పెట్టుబడులు కంటే ఎక్కువ లాభాలను అర్జించవచ్చు.. పూలకు మార్కెటు అన్ని వేళ్లలా ఉంటుది. మరీ ఇంకెందుకు అలస్యం మరీ స్టాట్ చేద్దామా..

## కొబ్బరిలో అంతర పంటగా కర్పూర రకం అరటి - రూ.18 లక్షల ఆదాయం



ఓ స్ఫూర్తి మనిషిని ఋషిని చేస్తుంది. ఓ ప్రోత్సహం ఉన్నత శిఖరాలకు చేరుకుంటుంది. ఓ ప్రేరణ ఎందరికో మార్గదర్శకం ఆవుతుంది%ొా%కంప్యూటర్ వదిలి నాగలి పట్టాడు.. వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపిస్తున్నాడు నెల్లూరుకు చెందిన రైతు ప్రసాద్. ఉన్నతమైన చదువు, అమోరికాలో మంచి ఉద్యోగం. లక్షలలో జీతం అయినా ఎదో ఆసంతృప్తి, ఎదో సాధించాలని తపన.

వ్యవసాయంపై ఇష్టంతో సొంత ఊరుకు చేరుకున్నాడు. ఆ యువరైతు గురించి మనం ఇప్పుడు ఏరువాకలో తెలుసుకుందాంపలువురికి ఆదర్శప్రాయం: నెల్లూరు జిల్లా, కె కోట మండలం, సాగిపాడు మండలంలో అతనికి 25 ఎకరాల మెట్ట భూమి ఉంది. ఎలాగైనా ప్రకృతి వ్యవసాయం చేసి పలువురికి ఆదర్శప్రాయం అవ్వాలని అనుకున్నాడు. అంతే ఉద్యోగం మానేసి కొన్ని రోజులు పాలేకర్ వద్ద శిక్షణ పొందాడు. ప్రకృతి వ్యవసాయం చేయడం నేర్చుకున్నారు. ఇక ఆలస్యం చేయకుండా వెంటనే పొలంలో దిగిపోయాడు.

ఇప్పుడు ఆఇంజనీర్ చేసిన అద్భుతాలను చూసేందుకు చాలా ప్రాంతాల నుంచి రోజుకు వంద మంది దాకా రైతులు వస్తున్నారు.

అంతర పంటగా కర్పూరం రకం అరటి: ప్రసాద్ వ్యవసాయంతో పాటు వాటి అనుబంధ వ్యాపకాలపై కూడా ఆసక్తి ఏర్పడింది. ముందుగా తనకున్న పొలంలో కొబ్బరి, అందులో అంతర పంటగా కర్పూరం రకం అరటి మొక్కలను నాటాడు. వీటికి తోడు కోకో, పశు గ్రాసం సాగును కూడా ప్రారంభించాడు. యంత్రాలకు బదులు చిన్నపాటి టిల్లర్ ను రంగంలోకి దింపాడు. కూలీల సమస్యలను కూడా తగ్గించుకున్నాడు. ఇలా రసాయనాలు తగ్గించుకుంటూ పొలం మొత్తం గో ఆధారిత వ్యవసాయం మొదలు పెట్టాడు. రసాయన ఎరువులను బదులుగా మొక్కల వద్ద ఆవు పేడతో నింపడం ప్రారంభించాడు. మొక్కల్ల మొదళ్ల వద్ద 9 అంగుళాల లోతు గుంతలు తీసి వర్షపు నీరు ఇంకేలా చేశారు.. కొబ్బరి ఆకులను కూడా సేంద్రీయ ఎరువుగా తయారు చేసుకుని వాడటం ప్రారంభించాడు. పొలంలో నాటిన మొక్కలు మొత్తానికి మల్చింగ్ చేయడంతో నీటి వాడకం కూడా గణనీయంగా తగ్గింది.రూ.18 లక్షల ఆదాయం: ప్రసాద్ వ్యవసాయం ప్రారంభించినప్పుడు అతని పొలంలో సాగునీటి సమస్య తీవ్రంగా ఉండేది. నేల పరిస్థితులను గమనించి తక్కువ నీటితో ఎక్కువ ఫలసాయం వచ్చేలా పాలేకర్ విధానాలు అమలు చేశారు. జీరోబడ్జెట్ సాగు ప్రారంభించారు. ఆవుపేడ, ఆవు మూత్రంతో తయారు చేసిన జీవామృతంతో రసాయనక ఎరువుల ఖర్చు తగ్గించుకున్నాడు. మల్చింగ్ విధానాలు అమలు చేసాడు. బహుళ పంటలు పండించడం ద్వారా రూ.18 లక్షల ఆదాయం సంపాదిస్తున్నాడు. విజయవాడలో సేంద్రీయ ఉత్పత్తులను విక్రయించడానికి రిటైల్ అవుట్లెట్ తెరవడం ద్వారా కూడా మంచి ఆదాయం వస్తోందని ప్రసాద్ సగర్వంగా చెబుతున్నారు. సాగు ఖర్చులు పెరిగిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేటి రోజుల్లో వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపించారు. మనిషి తలుచుకుంటే ఏదైనా సాధించగలడు అని నిరూపించాడు ఇంజనీర్, రైతురాజు అని నిరూపించాడు ఆ యువరైతు, వ్యవసాయంలో ఎలాంటి ఒత్తిడి ఉండదన ఈరైతు ఆరోగ్యకరమైన జీవితం గడుపుతూ, ప్రకృతితో మమేకం కావచ్చు అంటున్నాడు ప్రసాద్. అందుకే యువత వ్యవసాయంలోకి రావాలని పిలుపు నిస్తున్నారు.